सत्यमेव जयते

భారత ప్రభుత్వం

మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ

# నిష్ఠ

## పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల సమగ్రాభివృద్ధి కై జాతీయస్థాయి కార్యక్రమం

# పాఠశాల నాయకత్వం : భావనలు మరియు ఆచరణలు

## (School Leadership : Concepts and Applications)

విద్య మా హక్కు

సమగ్ర శిక్షా

అందరూ చదవాలి–అందరూ ఎదగాలి

సమగ్రశిక్షా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

2020

# సెక్షన్-1

## కరదీపికలు

1. కరదీపిక-1 పాఠశాల నాయకత్వం-భావనలు-ఆచరణలు
2. కరదీపిక పూర్వ పాఠశాల విద్య
3. పూర్వ వృత్తివిద్య
4. బోధనాభ్యసన ప్రక్రియలోలింగం-దృక్పథం - ఔచిత్యం
5. పాఠశాల విద్య అభివృద్ధి చర్యలు

మంచి నాయకత్వం అంటే ఎంతమంది అనుచరులు ఉన్నారన్నది కాదు.
ఎంతమంది నాయకులను సృష్టించారో ప్రధానం.

– మహాత్మాగాంధీ

# పాఠశాల నాయకత్వం : భావనలు మరియు ఆచరణలు

## (School Leadership : Concepts and Applications)

**ఉపోద్ఘాతం :**

విద్యావ్యవస్థలో భాగంగా ఉన్న పాఠశాల నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నాయకత్వ భావన పై సమగ్ర అవగాహన కల్పించడానికి ఈ మాడ్యూల్ సహకరిస్తుంది. పాఠశాలలను మార్పు మరియు పరివర్తన దిశగా (change and transformation) తీసుకువెళ్లగల సమర్థ నాయకులుగా ఎలిమెంటరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను మరియు పాఠశాలల నాయకులను ప్రభావంతమైన ఆచరణాత్మక నాయకులుగా (effective practitioners) తయారు చేయడానికి "పాఠశాల నాయకత్వం : భావనలు – ఆచరణలు/ అనువర్తనాలు అనే ఈ కరదీపిక / కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆదేశాలకు అనుగుణంగా (NCERT) మరియు (NCSL) మరియు (NUEPA) ఆచార్యులు సంయుక్తంగా అభివృద్ధి చేసారు. విద్యావేత్తల అభిప్రాయం ప్రకారం పాఠశాలలు ఏకాంతంగా ఏర్పాటు చేయలేరు. మరియు నిర్వహించలేరు. కాబట్టి భారతదేశంలో పాఠశాల ఒక యూనిట్ /భాగంగా క్లస్టర్, బ్లాక్, జిల్లా, రాష్ట్రంలో భాగాలుగా ఏర్పాటు చేసారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు క్షేత్రస్థాయిలో మొదటి యూనిట్‌గా గ్రామాలలోను పట్టణ వార్డులలోనూ ఏర్పాటు చేశారు. ఇవి స్కూల్ కాంప్లెక్స్ మండల వనరుల కేంద్రం జిల్లా విద్యాశాఖాధికారులు మరియు రాష్ట్ర స్థాయి పాఠశాల విద్యాశాఖ కమీషనర్ పర్యవేక్షణలో మౌలిక లక్ష్యమైన విద్యార్థులందరూ తరగతి వారీగా నిర్దేశించిన అభ్యసన ఫలితాల సాధనకు మరియు అంతిమ లక్ష్యమైన పిల్లల సమగ్ర సంపూర్ణ వికాసమే లక్ష్యంగా పనిచేస్తున్నాయి.

ఇంకా ఈ కరదీపిక ఆచరణాత్మక నాయకులను (leaders in action) గురించి కూడా విస్తృతంగా (eloborately) చర్చించింది. ఆచరణాత్మక నాయకత్వం సాకారం కావాలంటే (realised) స్కూల్ కాంప్లెక్స్, మండల, జిల్లా స్థాయిలలో సహాయక (supportive) అనుకూల వాతావరణం సారువ లాగ (scaffold) నెలకొల్పి సహకరిస్తూ ఉండాలని పాఠశాల నాయకత్వ జాతీయ కేంద్రం (National centre for school leader ship) గట్టిగా విశ్వసిస్తోంది. ఈ మాడ్యూల్ పాఠశాల నాయకుల బహుళ పాత్రలు మరియు బాధ్యతలు పాఠశాలల్లో అభ్యసన సంస్కృతిని స్థిరీకరిస్తూ విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి తగిన సూచనలు వ్యూహాలను సమగ్రంగా అందిస్తుంది. ఇంకా పిల్లల అభ్యసనం సమగ్రం కావడానికి ప్రధానోపాధ్యాయులు (head teachers) మరియు సంస్థాగత విద్యాధి కారులు/వ్యవస్థాగత విద్యాధికారులు (మన రాష్ట్రంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, ఉపవిద్యాధికారులు, జిల్లా విద్యాధికారులు) చేయాల్సిన ప్రయత్నాలను గురించి ఈ మాడ్యూల్ పాఠశాల నాయకులకు దిశానిర్దేశం చేస్తుందిఈ మాడ్యూల్ చివర్లో పాఠశాల నాయకులు పాఠశాల అభివృద్ధి ప్రణాళిక (school devolopment plan) తయారు చేసే విధి విధానాల సంక్షిప్త సమాచారం తో పాటు పాఠశాల సంపూర్ణంగా పరివర్తన చెందించడం (complete

transformation of a school) అనే దార్శనితను (vision) వాస్తవం చేసే సూచనలు కూడా ఇస్తుందిఈ మాడ్యూల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల కొరకు రూపకల్పన చేసినా సంస్థాగత విద్యాధికారుల (system level functionaries) సామర్థ్య నిర్మాణానికీ (capacity building) ఉపయోగకరంగా ఉంటుంది. మాడ్యూల్ లోని ప్రతి విభాగం (section) సంస్థాగత విద్యాధికారులకూ విద్యానాయకత్వ భావనల పై అవగాహన కల్పిస్తుంది.

**మాడ్యూల్ అభ్యసన లక్ష్యాలు (Learning objectives of the module)**

ప్రధానోపాధ్యాయులు ...

- పాఠశాల నాయకుని బహుళ పాత్రలు మరియు బాధ్యతలను పాఠశాల నాయకత్వ దృక్పథాన్ని అవగాహన అభివృద్ధి చేసుకోవడం
- పాఠశాలల్లో నాణ్యమైన ప్రమాణాలు పెంచే విద్యాబోధనకు విద్యార్థులలో గుణాత్మక విద్యా సాధనకు సమర్థ విద్యానాయకత్వాన్ని అందించుట.
- విద్యార్థులలో నాణ్యమైన గుణాత్మక అభ్యసనాన్ని స్థిరీకరించడానికి, సహభాగ అభ్యసన సంస్కృతి (collaborative learning culture) పెంచే జ్ఞానం నైపుణ్యాలు వైఖరులు పాఠశాలను నడిపించడానికై పొందుట
- సంస్థాగత విద్యాధికారులు (System Level Functionaries) CRC, BRC, ABRC, BEO, ABEO, DEO, DPO, లుక్లస్టర్ల బ్లాకుల మరియు జిల్లాలలోని పాఠశాలల్లో భాగస్వామ్య దృష్టితో పనిచేస్తూ పాఠశాలలన్నింటిలోనూ గుణాత్మక విద్యాబోధనను సాకారం చేయుట.

## నాయకత్వ అభివృద్ధికి అభ్యసన ఫలితాలు : జ్ఞానం, నైపుణ్యాలు మరియు వైఖరుల చట్రం (Learning out comes for leadership development : Knowledge, skills and Attitudes framework)

ఈ కింద ఇవ్వబడిన జ్ఞానం, నైపుణ్యాలు మరియు వైఖరుల చట్రం ద్వారా పాఠశాల నాయకులు మరియు వ్యవస్థాగత కార్యనిర్వాహకులు అభ్యసన ఫలితాలను అర్థంచేసుకోవచ్చు. ఈ మాడ్యూల్ ద్వారా ప్రధానోపాధ్యాయులు మరియు వ్యవస్థాగత కార్యనిర్వాహకులు వారి పాఠశాలల పరివర్తన కొరకు క్లస్టర్స్‌ను, బ్లాక్స్‌ను మరియు జిల్లాలను నడిపించడానికి, కింద ఇవ్వబడిన జ్ఞాన విభాగాలను, నైపుణ్యాలు, సరైన వైఖరుల అభివృద్ధి సాధించగలుగుతారని నమ్మవచ్చు.

**వయోజన విద్యానేపథ్యంలో –**

- జ్ఞానం దేనిని సూచిస్తుంది? ఒక సిద్ధాంతం మరియు అభ్యసన అవగాహన భాగం.
- నైపుణ్యాలు ఎలా సూచిస్తాయి? ఒక సిద్ధాంతాన్ని లేక అభ్యాసాన్ని అమలు చేసే భాగం.

- వ్యక్తి నమ్మక వ్యవస్థ మరియు ఆలోచనల నుండి వచ్చిన అవగాహన లేక దృక్పథాన్ని వైఖరులు సూచిస్తాయి.

| జ్ఞానం | నైపుణ్యాలు | వైఖరులు |
|---|---|---|
| పాఠశాల నాయకత్వం | దార్శనికత రూపకల్పన | చొరవ తీసుకోవడం |
| బోధనాశాస్త్ర విషయజ్ఞానం | సహకారం | సానుకూల దృక్పథం |
| విద్యా పర్యవేక్షణ | భావప్రసారం | క్రియాశీలిగా ఉండటం |
| జట్టు అభ్యసన | విద్యాపర్యవేక్షణ | ప్రతీ పిల్ల / పిల్లవాడు అభ్యసించ గలరు అనే నమ్మకం |
| పాఠశాల అభివృద్ధి ప్రణాళిక | బోధనాభ్యసన ప్రక్రియల పరివర్తనకు మద్దతు ఇవ్వడం | |
| విద్యలో ICT అనుసంధానం / సమీకృతం | ప్రణాళిక మరియు సమీక్ష | ప్రతీ పిల్ల / పిల్లవాడు అభ్యసనలో ప్రగతి చూపగలరనే నమ్మకం. |

## నాయకత్వం – భావన (The Leadership - The Concept)

మాడ్యూల్ లోని ఈ విభాగం నాయకత్వ భావనను విపులంగా వివరిస్తుంది. ప్రభావ వంతమైన నాయకునికి స్వీయాభివృద్ధి మరియు ప్రేరణ గురించి ముఖ్యలక్షణాల గురించి వివరిస్తుంది. ఏలాంటి పరిస్థితిలోనైనా సాధారణ లక్షణాలుగల నాయకులు కూడా స్పందించేలా ప్రధాన ఉపాధ్యాయులను మరియు వ్యవస్థాగత కార్యనిర్వాహకులను ప్రేరేపిస్తుంది. విద్యా నేపథ్యంలో ఒక నాయకునిగా పరిపాలన మరియు యాజమాన్యానికి మించి తన పాత్రను గురించిన అవగాహన కలిగి ఉండటం అవసరం. ఆచరణాత్మక నాయకుల విభాగం ఈ భావన ఇతర భావనలను సమగ్రంగా తెలియచేస్తుంది.

## స్వయం ప్రేరణ (Self and Motivation)

స్వీయ అవగాహనతో మీ వైఖరులు మరియు సామర్థ్యాల గురించి తెలుసుకోవడానికి మీకు సహాయపడుతుంది. సమర్థవంతమైన నాయకుడిగా ఎదగడానికి, విశ్వాసాన్ని పెంపొందించడానికి మరియు కావలసిన మార్పులకు తీసుకురావడానికి మీ వైఖరులు మరియు చర్యలపై ఆలోచించే – ప్రశ్నించే – పునరాలోచన ప్రక్రియను ప్రారంభించబడానికి ఇది మీకు అవకాశం కల్పిస్తుంది. ముఖ్యంగా సవాలును ఎదుర్కొంటున్నప్పుడు మీ వైఖరిని 'అవును, నేను చెయ్యగలను' అని ఈ ప్రక్రియ మీలో మార్పు తీసుకొస్తుంది. ఈ ప్రక్రియ మీ పాఠశాలను మార్చడానికి నాయకుడిగా ఎదగడానికి సహాయపడుతుంది. ఒకరు స్వయంగా మార్పుతీసుకురాగలిగినపుడే ఒక రోల్‌మోడల్‌గా మరియు సమస్యలను పరిష్కరించడానికి ఇతరులను ప్రభావితం చేస్తారు. పాఠశాల నాయకునిగా తన ప్రయాణాన్ని ప్రారంభించేటప్పుడు ఈ గుణాలు ప్రధానోపాధ్యాయునికి అవసరం. ఏది ఏమైనా స్వీయ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ – ఇది జీవితకాలం

జరగాల్సిన ప్రక్రియ. మన ప్రవర్తన, మన ఆలోచన లేక జ్ఞానం, నైపుణ్యాలకు సంబంధించిన అనేక అంశాలలో మనం మార్పు కోరుకుంటున్నాం అనే విషయాలు ఈ ప్రక్రియ కలిగి ఉంది. మీరు ఇతరులతో సంబంధాలు పెట్టుకునేటప్పుడు మీ ప్రవర్తనను మెరుగుపరుచుకోవాలని, మరింత సానుకూల వైఖరిని సృష్టించుకోవాలని, వైవిధ్యమైన  జీవిత అనుభవాలకు మిమ్మల్ని మీరు పరిచయం చేసుకోవాలని, మరియు స్వీయ పఠనం ద్వారా వృత్తిపరంగా అభివృద్ధి చెందాలని, ఇతర సహోద్యోగుల నుండి నేర్చుకోవడం లేదా వృత్యంతర కార్యక్రమాలకు హాజరు కావాలని మీరు అనుకోవచ్చు. మిమ్మల్ని మీరు అభివృద్ధి చేసుకోగల అనేక మార్గాలలో ఇవి కొన్ని. మీరు ఎంత బాగా పరివర్తన చెందితే అంతకుమించిన ఆత్మవిశ్వాసంతో మీ పాఠశాలను అభివృద్ధి చేస్తారు.

ఒకసమర్థవంతుడైన నాయకునిగా మారాలంటే నాకు ఎటువంటి ప్రధాన గుణాలు అవసరం? అనే ప్రశ్నకు ఈ ప్రయాణ ప్రారంభంలో నీకు నువ్వే వేసుకోవలసిన ప్రశ్న.

**నాయకుని ప్రధాన లక్షణాలు (Qualities of a Leader)**

- మొదటి అడుగు వెయ్యడానికి సిద్ధం కావడం, చొరవ చూపడం.
- సానుకూల దృక్పథంతో పాటు నిర్వహణ సామర్థ్యం కలిగి ఉండడం.
- స్వీయ-ప్రేరణ కలిగి ఉండటం.
- ఇతరులకు ప్రేరణ ఇస్తూ ప్రభావితం చేయడం.
- మార్పు తీసుకురావడానికి స్థిరమైన ప్రయత్నాలకు చెయ్యగలగడం.

ఆడియో వీడియో రిసోర్సుల నుండి
లీడ్ ఇండియా  వీడియోను పరిశీలించండి.
Check video link in audio-visual resources on Lead India Video.

ఒకరు నాయకుడి పాత్రను చేపట్టడానికి 'మొదటి అడుగు వేయాలి' అనేదానిని మీరు అంగీకరిస్తున్నారా? సమర్థిస్తున్నారా? పై జాబితాకు మీరు జోడించగల నాయకుడి ప్రాథమిక లక్షణాలను గూర్చి ఆలోచించండి. సమర్థవంతమైన నాయకుడిగా ఎదగడానికి ఒకరు ప్రదర్శించాల్సిన లక్షణాలు ఇవి. మీరు ఈ కింది వీడియో లింక్‌ను కూడా చూడవచ్చు / వీక్షించవచ్చు.

ఈ వీడియో నుండి మీరు ఏ ముఖ్యమైన నాయకత్వ పాఠాలు నేర్చుకుంటారో రాయండి / చెప్పండి.

## ఆచరణాత్మక నాయకులు (Leaders in Actions)

రెండు రకాల నాయకులు ఉండవచ్చు - స్థానం ద్వారా నాయకులు. లేదా నియమించబడిన లేదా సీనియారిటీ వలన పదవిలోకి వచ్చిన నాయకులు లేదా వారు చేసే పనుల వలన అయిన నాయకులు లేదా వారి చర్యల ద్వారా ఎన్నుకోబడి, ప్రజలను అధిక సంఖ్యలో ప్రభావితం చేసే సామర్థ్యం, లక్ష్యసాధనకు ప్రజలను వారితో తీసుకువెళ్ళడం, వారిజ్ఞానం, నైపుణ్యాలతో ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం పొందడం మరియు ముఖ్యంగా సానుకూల, క్రియాశీల వైఖరి కలిగి ఉండే నాయకులు. వీరు ఏ పదవిలో ఉన్నవారూ

కాకపోవచ్చు. వారి ఆలోచనలు, ఆచరణలు ప్రజలను ఆకట్టుకొని, ప్రభావితం చేసి వారిని అనుసరించేలా చేస్తాయి. పాఠశాల అధిపతిగా / వ్యవస్థాగత కార్యనిర్వాహకునిగా నియమితుడివైన నాయకుడు కావచ్చు, లేక సీనియారిటీ ప్రకారంగా నాయకుని స్థానంలో నియామకం అయిన వాడివై ఉండవచ్చు. కానీ, ఆచరణ ద్వారా కూడా మీరు నాయకులా? ప్రజలను, అనుచరులను పాఠశాల సందర్భంలో ఉపాధ్యాయులను, విద్యార్థులను ప్రభావితం చెయ్యగలుగుతున్నారా?

పాఠశాలలో మార్పు తీసుకురావాలన్నా, ఆచరణ ద్వారా ప్రభావితం చెయ్యాలన్నా నువ్వు నాయకుడిగా ఉండటం అవసరం. స్వీయ-ప్రేరణ, ఇతరులను ప్రభావితం చేయడం, పరస్పర వ్యక్తిగత సంబంధాలను స్థాపించడం / కలిగిఉండడం సృజనాత్మక మరియు (విమర్శనాత్మక) ఆలోచన, నిర్ణయాలు తీసుకోవడం మరియు అందరినీ ఒక జట్టులాగా తీసుకెళ్ళే సామర్థ్యం మొ။నవి ఆచరణాత్మక నాయకునికి ఉండాల్సిన లక్షణాలు.

## నాయకత్వ నిర్వచనాలు

నిరక్షరాస్యుల అవగాహనలో నాయకత్వమంటే అధికారం లేదా తగినంత శక్తిగల వారు లేదా ఒక సంస్థకుగానీ, ఒక జనసముదాయాన్ని ప్రభావితం చేసే అధిపతి అని అర్థం చేసుకోవచ్చు.

శక్తి, అధికారం మరియు ప్రభావం అనే పదాలను అర్థం చేసుకుండానికి ప్రయత్నిద్దాం. నాయకత్వాన్ని నిర్వచించడానికి లేదా పునర్నిర్వచించడానికి వాస్తవంగా మనకు ఏవిధంగా సహాయపడతాయో చూద్దాం.

'శక్తి' అనేది పొగడ్త శిక్షణ ద్వారా ఇతరుల ప్రవర్తనలో మార్పు తీసుకురాగలగడం. శక్తి మూడు రకాలుగా చూడవచ్చు. (i) బలవంతపు శక్తి (వ్యక్తిగత హాని) (ii) పారితోషిక శక్తి (డబ్బు) మరియు (iii) నియమావళి శక్తి (కట్టుబాట్లు, నియమాలు మరియు నిబంధనలు).

'అధికారం' చట్టబద్ధమైన శక్తి. ప్రభుత్వ కార్యనిర్వాహకులకు అధికారం ఉంటుంది. అది వారికి చట్టబద్ధంగా ఇవ్వబడుతుంది. స్థానం ద్వారా నువ్వు గూడా నాయకుడి అధికారం కలిగి ఉన్నావు. 'ప్రభావం' అనేది ప్రశంస మరియు శిక్ష అవసరం లేకుండా, అధికారం లేకుండా ఇతరుల ప్రవర్తనలో మార్పుతీసుకు రాగలగడం.

బహుమతులు మరియు శిక్షల భయం లేకుండా, అధికారం లేకుండా, విశ్వసనీయమైన వాతావరణాన్ని సృష్టించి ఇతరులను ప్రభావితం చేయడమే ఉత్తమ నాయకత్వ శైలి. ప్రభావశక్తి బలంగానూ, శాశ్వతంగాను మరియు చాలాకాలం ఉంటుంది. అన్ని పాఠశాలల ఆవరణ పరిస్థితులలోనూ "నాయకత్వం ప్రభావితం చేసే ప్రక్రియ" అని అనడం సముచితం.

## పరిపాలన నుండి నాయకత్వం వైపు (Move beyond Administration to Leadership)

పాఠశాలలో ఉన్నప్పుడు నువ్వు వివిధ పాత్రలను ప్రదర్శిస్తావు. కొన్ని సమయాలలో పరిపాలకుడిగా వ్యవస్థాగత బాధ్యతలను చూడటం, కొన్ని సమయాలలో పాఠశాలలో ఉన్న మరియు అనుసంధానించబడిన

వివిధ విభాగాలను నిర్వహించే సంస్థ అధిపతిగా వ్యవహరించటం. కానీ, ఈ సంఘటనల సందడిలో నాయకుడిలా ఆలోచించడం మరియు వ్యవహరించడం మీరు కోల్పోవచ్చు. ప్రతీ పనిపై మీరు వెచ్చించే సమయాన్ని మర్చిపోవచ్చు. ఇది మిమ్మల్ని, మీ పాఠశాలను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తుంది.

ఒక పరిపాలకుడిగా, ఒక నిర్వాహకుడిగా లేక ఒక నాయకుడిగా పనిచేసే తీరులో స్వాభావిక వ్యత్యాసం ఉంటుంది. కింద ఇచ్చిన 'ఆకృతి'ని పరిశీలించి, ఒక పాఠశాల అధిపతిగా/వ్యవస్థాగత కార్యనిర్వాహకుడిగా పనిచేస్తున్నప్పుడు మీ స్థానం ఎక్కడో నిర్ణయించుకోండి.

**పరిపాలకుడు**
నియమాలు, నిబంధనలకు కట్టుబడి ఉండటం.

**నిర్వాహకుడు**
పనులు మరియు సంబంధాలకు నిర్వహించడం

**నాయకుడు**
సునిశిత (spotlight) పరిశీలనా దృష్టి.

మీరు ఆకృతి (figure) ని చూసినట్లయితే, కార్యక్షేత్రం విస్తరించిన కొద్దీ మీ పనితీరు స్వభావం ఆధారపడుతుంది. మీ పనులను నియమ, నిబంధనలకు లోబడి చేస్తున్నప్పుడు, ఇచ్చిన పని అమలు పరుస్తున్నప్పుడు మీరు ఎక్కడ పరిపాలనా ధోరణులను ప్రదర్శిస్తారు. మీ పని వర్ణ విశ్లేషణ (Spectrum) ఇరుకుగా ఉంటుంది. ఇది ఉన్నత అధికారిక నిర్మాణంలో ఎక్కువ కనిపిస్తుంది. ఇక్కడ అనువైన ప్రదేశం బయటికి రాకుండా ఉండటమే కాకుండా ఉన్నత అధికారులు ఏర్పాటుచేసిన సరిహద్దులను దాటరు. అనేక సందర్భాలలో మీరు సూచనల కోసం వేచిఉంటారు, ప్రతిస్పందిస్తారు. మీరు సొంతంగా నిర్ణయాలు తీసుకోరు.

మీ పాఠశాలను సజావుగా నడపడానికి మీరు మీ జ్ఞానాన్ని ఉపయోగించినప్పుడు వివిధ పాఠశాల కార్యకలాపాలు మరియు విభాగాలను పర్యవేక్షించడం ద్వారా, మీరు విస్తరించిన సరిహద్దులతో నిర్వాహకుడిగా ఎక్కువ పనిచేస్తున్నారు, కొద్దిగా పరిపాలనా పరిమితులకు మించి. అయితే నాయకుడి పాత్ర అంతకు మించినటువంటిది.

ఒక నాయకుడు –

- భాగస్వామ్య దృష్టిని అభివృద్ధి పరిచి, ఆ దృష్టిని మంచి సుశిక్షితులైన జట్లతో ఆచరణలోకి తెస్తాడు.
- సహకార భావంతో మానవ సంబంధాలను పెంపొందించే, పనిచేసే బృందాలను తయారుచేసి మరియు జట్టు ప్రయత్నాలకు మద్దతునిచ్చే వాతావరణాన్ని సృష్టిస్తాడు.
- చర్యల ద్వారా స్ఫూర్తిని మరియు సహాయక సంస్కృతిని అందించడం ద్వారా ప్రేరేపిస్తాడు.

పాఠశాల అధిపతులుగా, బహుళ పాత్రలు మరియు బాధ్యతలతో వ్యవహరించే మీ అవగాహనకు మరింత జోడించాల్సిన అవసరం ఉంది. ఈ ప్రారంభ చర్చ ఆధారంగా, మనం పాఠశాల నాయకత్వ అవగాహనపై స్పందిద్దాం.

పరివర్తన వాతావరణం సృష్టించటం ద్వారా నాయకత్వాన్ని అందించటానికి ఒక నాయకుడు పరిపాలన మరియు నిర్వహణలను దాటి వెళ్ళాలని ఆశిస్తాడు. ఒక నాయకుడిగా మారాలంటే బోల్స్ మరియు డావెన్‌పోర్టు (1975) లు ప్రతిపాదించిన నమూనాలో వర్ణించబడిన నాలుగు లక్ష్యాలను నువ్వు సాధించాలి.

4వ లక్ష్యం
అవసరాలు తీర్చడం

3వ లక్ష్యం
ఆవిష్కరించడం

---

2వ లక్ష్యం
అభ్యసన అవసరాలు అందించడం

1వ లక్ష్యం
పాఠశాలను నిర్వహించడం

**ఆధారం :** *The leadership process in Hard w.Boles and James A. Davenport (1975), Introduction to Educational leadership, Harper and Row Publishers, NewYork, P.*

నీ పాఠశాలను నిర్వహించేటప్పుడు, పర్యవేక్షిస్తున్నప్పుడు మరియు పరిపాలిస్తున్నప్పుడు, ఒక పాఠశాల నాయకుడు/వ్యవస్థాగత నాయకుడివి కావాలంటే నాలుగు లక్ష్యాలు నువ్వు సాధించాలని ఈ ఆకృతి వివరిస్తుంది. విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల పనితీరును పర్యవేక్షించడం, విద్యార్థుల హాజరు, పాఠశాల ఫలితాలు, ఉపాధ్యాయుల క్రమబద్ధత మరియు సమయపాలన, ఉపాధ్యాయుల వృత్తిపరమైన అభివృద్ధి, సన్నద్ధత, రిఫరెన్స్ మెటీరియల్ గల గ్రంథాలయాల నిర్వహణ మొదలైన పాఠశాల కార్యకలాపాలను నిర్వహించడం ఆధారంగా మీరు 1 మరియు 2 వ లక్ష్యాలను సాధించినట్లే అని నిర్ణయించవచ్చు.

ఎవరైతే మార్పులు మరియు నూతన ఆవిష్కరణలకు చొరవ చూపుతారో వారు 3వ లక్ష్యాన్ని సాధించామని చెప్పవచ్చు. ఇంకా, పాఠశాల మరియు ఉపాధ్యాయుల వృత్తిపరమైన ఆకాంక్షలను సంతృప్తి పరచడంలో విజయం సాధించిన వారు, ఉపాధ్యాయులు మరియు నాయకులు ఇద్దరూ ఒకరితో ఒకరు అనుకూలంగా ఉంటూ, ఏకకాలంలో అభివృద్ధి చెందుతుంటే, నువ్వు 4వ లక్ష్యాన్ని సాధించడంలో విజయం సాధించావని చెప్పవచ్చు.

మొదటి రెండు లక్ష్యాలను సాధించడానికి నీ ప్రయత్నాలు పరిమితంగా ఉన్నంతవరకు నువ్వు 'పరి పాలకుడివి' నువ్వు నాయకుడివి కావాలంటే ఎరుపు గీతను నువ్వు దాటాల్సిందే. మొదటి మూడు లక్ష్యాలను సాధించడంలో నాయకులమయినామని కొంతమంది

> పాఠశాల పరివర్తన మరియు పాఠశాల అభివృద్ధి గురించి ఆడియో వీడియో రిసోర్సుల్లో వీడియో లింకును సందర్శించండి.
> Check video link in audio-visual resources on Change Leadership and School Improvement.

భావించవచ్చు. చాలామంది పరిపాలకులే చాలా కొద్దిమంది మాత్రమే 4వ లక్ష్యాన్ని చేరుకుంటారు. 'నాయకత్వాన్ని మార్చండి' గురించి మరింత తెలుసుకోవడానికి క్రింద అందించిన వీడియో లింక్‌ను తనిఖీ చెయ్యండి.

**పాఠశాల నాయకులు : బహుళ పాత్రలు మరియు బాధ్యతలు**
**(School leaders : Multiple roles and Responsibilities)**

ఒకపాఠశాల నాయకుడిగా నువ్వు బహుళ పాత్రలు మరియు బాధ్యతలు కలిగి ఉంటావు. ఈ క్రింద ఇవ్వబడిన బొమ్మ నుండి ఒక పాఠశాల నాయకుడి 7 కీలక పాత్రలు నిర్వహించాలి.




## పాఠశాల నాయకత్వ దృక్పథం (Perspective on School Leadership)

ఇది పాఠశాల నాయకుడు / వ్యవస్థాగత కార్యనిర్వాహకుడి ప్రభలమైన పాత్ర. ఒక నాయకుడిగా నువ్వు నాయకత్వాన్ని, విద్యా విభాగం (క్లస్టర్ / బ్లాక్ / డిస్ట్రిక్ట్) పరివర్తన లేక పాఠశాల పరివర్తనపై దాని ప్రభావాన్ని అర్థం చేసుకోవలసిన అవసరముంది. నిరంతర ప్రయోగాలకు, మార్పునకు ఒక వేదికగా మరియు పిల్లల వికాసం మరియు అభివృద్ధిని పెంపొందించే ప్రదేశంగా ఒక పాఠశాలను మార్చడంలో నీకు ఈ పాత్ర ప్రోత్సహిస్తుంది. ఈ పాత్ర అవగాహన మీకు పాఠశాల నాయకుడు / వ్యవస్థాగత కార్యనిర్వాహకుల నాయకత్వ సవాళ్ళ చుట్టూ సంభాషించడానికి సహాయ పడుతుంది. మరియు రూపాంతర అజెండా (transformative agenda) ను సాధించడానికి ఎదుర్కొంటున్న సవాళ్ళను మీ అధిగమించాలో అవగాహన కల్పిస్తుంది. పిల్లల

కేంద్రీకృత అభ్యసనాన్ని నొక్కి చెప్పడం, సమ్మిళిత మరియు ప్రగతిశీల స్వభావం గల మార్పు మరియు పరివర్తనా దృష్టిని నిర్మించుకోవడానికి ఈ పాత్ర సహాయ పడుతుంది. ఒక పాఠశాల నాయకుడిగా నీ సామర్థ్య పరిధిలో ప్రస్తుత పాఠశాల మూలమైన వాస్తవాలను అంచనా వెయ్యగలవు. నీ పాఠశాల అభివృద్ధి కొరకు ఒక దార్శనికత అభివృద్ధి చేసుకొనగలవు. జట్టుపని మరియు సహకార యుతంగా విద్యార్థి సంపూర్ణ అభివృద్ధే ధ్యేయంతో ఈ దార్శనికత నిజం చేసే దిశలో ప్రయాణం ప్రారంభిస్తావు. పాఠశాల నాయకుడు పాఠశాల పరివర్తన కోసం ఏం చెయ్యాలో అనే విషయంలో ఈ పాత్ర సమగ్రంగా వివరిస్తుంది.

> ఆడియో వీడియో రిసోర్సుల నుండి అభ్యసన సంస్థగా పాఠశాల వీడియోను పరిశీలించండి.
> Check video link in audio-visual resources on School as a Learning Organisation

## స్వీయ అభివృద్ధి (Self Development)

స్వీయ, ఉపాధ్యాయుల, సిబ్బంది మరియు విద్యార్థుల సామర్థ్యాలు, వైఖరులు మరియు విలువలకు సంబంధించిన సానుకూల స్వీయ భావనలను అభివృద్ధి చేయడం గురించి ఈ పాత్ర దృష్టి పెడుతుంది. ఈ పాత్రలో స్వీయ మరియు ఇతరుల నిరంతర అభ్యసన మరియు అభివృద్ధి కొరకు అవకాశాలను కల్పించడంలో నాయకుని కీలక పాత్రను అవగాహన చేసుకోవడం వలన పరస్పర చర్య మరియు ప్రతిబింబించడం ద్వారా నిన్ను నువ్వు మెరుగుపరుచుకోవడం ప్రారంభించాలి. ఇందులో నాయకుడు ఉత్సాహ పూరితమైన నాయకత్వాన్ని ప్రదర్శించుటకు మొదట సొంత కృషి చేయవలసి ఉంటుంది. స్వీయ అభ్యసన ఒక మార్గంగా పర్యావలోకనాన్ని (reflection) సాధన చెయ్యడం ద్వారా దీనిని అభివృద్ధి చేసుకోగలవు. చర్య–ఆధారిత–పర్యావలోకనం సాధన ద్వారా పాఠశాల నాయకుడు తను కోరుకున్న మార్పును తేవడానికి మరింత సాధికారతను పొందుతాడని నమ్మవచ్చు. తద్వారా ఒక సవాలును ఎదుర్కొన్నప్పుడు 'అవును, నేను చెయ్యగలను!' అనే వైఖరి పెంపొందుతుంది, పర్యవసానంగా పాఠశాలను పనితీరులో మార్పుతేవచ్చు. పాఠశాల పరివర్తన కోసం బాధ్యతను విశ్వాసంతో స్వీకరించడం, జ్ఞానం, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడంలో ఈ పాత్ర అవగాహన నీకు సహాయం చేస్తుంది. వృత్తి పరమైన స్వీయ అభివృద్ధి మార్గాన్ని ప్రారంభించడానికి ప్రక్క ఉన్న ఈ వీడియోలింక్‌ను తనిఖీ చెయ్యండి. ఆడియో విజువల్ వనరుల క్రింద అందించబడింది.

> ఆడియో వీడియో రిసోర్సుల నుండి వృత్తిపరమైన అభివృద్ధి ప్రణాళిక వీడియోను పరిశీలించండి.
> Check video link in audio-visual resources on Professional Development Plan

## బోధనాభ్యసన విధానాన్ని మార్చడం (Transforming Teaching - Learning process)

ఈ పాత్ర ప్రాముఖ్యత, తరగతి గది. విధానాలను మరింత శిశుకేంద్రీకృతం చెయ్యడానికి, అన్వేషణ మరియు సృజనాత్మకతకు వేదికగా పాఠశాలలోని బోధనాభ్యసన కార్యక్రమాలను సంస్కరించడం. ఇది పాఠశాల నాయకులకు చదువు ఆవశ్యకతను అవగాహన చేసుకునేలా చేస్తుంది. మరియు పిల్లలు పాఠశాలకు

ఎందుకు రావాలి? ప్రాథమిక దశ పూర్తి చేయడానికి పిల్లలకు స్వాగతం పలికి, వారు సజావుగా కొనసాగేందుకు ఎలాంటి బోధనాభ్యసన కార్యక్రమాలు అమలు చేయాలి? అనే అంశాలను అవగాహన చేసుకోగలిగేలా చేస్తుంది. ఈ పాత్ర పిల్లల అవసరాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తుంది. వివిధ అభ్యసన అనుభవాల ద్వారా పిల్లల అవసరాలను అర్థంచేసుకోవడానికి పాఠశాల నాయకులలో సున్నితత్వాన్ని పెంపొందించడానికి ప్రయత్నిస్తుంది. మీ నైపుణ్యాలను పెంపొందించుకోవడంపై కూడా ఇది దృష్టి పెడుతుంది. బోధనాభ్యసనకు సంబంధించిన ముఖ్యమైన విధానాలైనటువంటి తరగతి గదులలో బోధనాభ్యసన పరిశీలన, ఉపాధ్యాయులకు పరిపుష్టిని (feed back) అందించడం మరియు వారికి శిక్షకుడిగా పాఠశాల నాయకుడి అభివృద్ధిపై దృష్టి పెడుతుంది. ఈ పాత్ర ముఖ్యఉద్దేశ్యం, బోధనాభ్యసన కార్యక్రమాన్ని నువ్వు నడిపించే తీరును బట్టి, ప్రతీ పిల్లవాడికి ప్రత్యేకం, ముఖ్యం అనే భావనతో గౌరవించి ప్రతీరోజూ వారు నూతన విషయాలు తన గురించి మరియు పరిసరాల గురించి అభ్యసించుటకు పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చేలా ప్రేరేపించడం.

> ఆడియో వీడియో రిసోర్సుల నుండి పాఠశాల విద్య ప్రయోజనం వీడియోను పరిశీలించండి.
> Check video link in audio-visual resources on School and Purpose of Education

## జట్లను ఏర్పాటు చేయడం మరియు నడిపించడం (Building and Leading Teams)

పాఠశాల మొత్తం ఒక యూనిట్. అందులోని సభ్యులు నిర్వహించాల్సిన లక్ష్యాల సాధన కొరకు నిరంతరాయంగా పనిచేస్తారు. ఇది సమర్థవంతంగా నడవటానికి జట్లను ఏర్పరచడం మరియు నడిపించడం పాఠశాల నాయకుడి ముఖ్యమైన పాత్ర. జట్టుపని పాఠశాల మెరుగైన పనితీరుకి సహాయపడటమే కాకుండా, ఆలోచనలు పంచుకోవడం మరియు సమస్యలను, సవాళ్ళను ఎదుర్కొనే విధంగా ప్రతి జట్టు సభ్యుని సామర్థ్యాలను మరియు నైపుణ్యాలను నిర్మిస్తుంది. ఈ పాత్ర సమర్థవంతమైన, సుస్థిరమైన జట్లను నిర్మించడానికి అవసరమైన విలువలు మరియు నైపుణ్యాలను అందచేస్తుంది. జట్టు ఏర్పాటు, సహకారం, సమూహ గతిశీలత (group dinamics), సంఘర్షణ, పరిష్కారాలు సమర్థవంతమైన భావప్రసారం జట్లను ఏవిధంగా నడిపించాలి మరియు అదే సమయంలో జట్టు సభ్యుల వృత్తిపర అభివృద్ధికి ఎలాంటి అవకాశాలు కల్పించాలో ఆలోచిస్తుంది.

## ఆవిష్కరణలను ప్రోత్సహించడం (Leading Innovations)

ఏ సంస్థలోనైనా ఆవిష్కరణలు తగిన శక్తివంతమైన ఉపగమలు. అవి సమస్యలను పరిష్కరిస్తాయి మరియు మార్పు తీసుకొస్తాయి. ఆవిష్కరణలను సమస్య పరిష్కారానికి మాత్రమే ఉపయోగించకుండా, ప్రజలందరినీ భాగస్వామ్యులను చేసే ప్రదేశాలుగా మరియు పాఠశాలలో సమ్మిళిత అభ్యాసాలను ప్రోత్సహించేదిగా ఆవిష్కరణలు ప్రజలను విపత్కర పరిస్థితులు ఎదుర్కొనేలా, ఆనందంగా ఆలోచించే విధంగా మరియు నమ్మకంతో పనిచేసేలా ప్రోత్సహిస్తాయి. 'అవును, నేను చెయ్యగలను', అనే వైఖరితో నిర్వహించగల విశ్వాసాన్నిస్తుంది. ఆవిష్కరణల ద్వారా అభ్యసనం పాఠశాలలో ఒక సహజ విషయమవుతుంది. కనుక, ఇది పాఠశాల నాయకుడి ప్రధాన బాధ్యతగా కనిపిస్తుంది. పాఠశాల సమగ్ర పరివర్తన కొరకు అభ్యసన సంస్థలుగా

పాఠశాలలను నడిపించడానికి ఆవిష్కరణ సంస్కృతిని నిర్మించాలి. పాఠశాల కార్యక్రమాలలోనూ, బోధనాభ్యసన లోను ఆవిష్కరణలు విద్యార్థుల అభ్యసనను ఆనంద మయం చెయ్యడమే కాకుండా పాఠశాలను అభ్యసన సంస్థగా మార్చి ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను మరియు సంఘాన్ని కూడా ఆనందమయం చేస్తాయి. ఆవిష్కరణల గురించి మరింత సమాచారం కోసం ఇవ్వబడిన వీడియోలింక్ వీక్షించండి.

ఆడియో వీడియో రిసోర్సుల నుండి మరిన్ని నవ్యావిష్కరణలను తెలుసుకొనుట వీడియోను పరిశీలించండి.
Check video link in audio-visual resources on Knowing More about Innovations

## భాగస్వామ్యాలను నడిపించుట (Leading Partnerships)

పిల్లలు విభిన్న అనుభవాలతో వైవిధ్యమైన సామాజిక ఆర్థిక నేపథ్యాల నుండి పాఠశాలకు వస్తారు. వారి సామాజిక, భావోద్వేగ అవసరాలు తీరినపుడు, వారు పాఠశాలలో చక్కగా అభ్యసిస్తారు. పాఠశాలలు తమ విద్యార్థుల జీవితాలు సుసంపన్నం చేసే అవకాశాన్ని వారి తల్లిదండ్రులతో, సమాజంతో నిరంతరం కలిపి పనిచేస్తూ ప్రతీ విద్యార్థి నేర్చుకునే అవకాశాలు కల్పించాలి. సమాజ సభ్యులు, తల్లిదండ్రులు, ఇతర పాఠశాల నాయకులు మరియు వ్యవస్థాగత కార్య నిర్వాహకులతో కూడిన స్థానిక పాఠశాల సముదాయంతో భాగస్వామ్యాలను కల్పించడం మరియు నిర్మించడానికి ఈ పాత్ర మీకు సహాయపడుతుంది.

## పాఠశాల పరిపాలన నిర్వహణ (Leading School Administration)

ఈ పాత్ర పాఠశాలను నిర్వహించే పరిపాలన మరియు ఆర్థిక అంశాలపై దృష్టిపెడుతుంది. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు జారీచేసిన పరిపాలన నియమాలు మరియు మార్గదర్శకాలను అర్థం చేసుకునేందుకు మిమ్మల్ని ప్రోత్సహిస్తుంది. అదే విధంగా పాఠశాల ఆర్థిక విషయాలు, బడ్జెట్ మరియు నిధుల వినియోగంపై అవగాహన పెంపొదిస్తుంది. పాఠశాలను నడిపిస్తున్నప్పుడు భౌతిక, మరియు మానవ వనరుల నిర్వహణ ముఖ్యం. ఈ విభాగం వనరులతో సమర్థవంతంగా వ్యవహరించే వివిధ కోణాలను అన్వేషిస్తుంది. పాఠశాల నాయకుని ఈ పాత్ర నిర్ణయం తీసుకునే సమాచారంతో పాఠశాల పరివర్తనకు నడిపించడంలో నీకు సహాయపడటానికి ప్రయత్నించడంలో మీకు సహాయపడుతుంది.

పాఠశాల నాయకుడి పాత్రలు బహువిధాలు. ఏదేమైనా బోధనాభ్యసన సంస్కృతి పెంచి ప్రతీ విద్యార్థి అభ్యసించే భరోసా ఇచ్చే పాత్రలలో ఇది ఒకటి.

## విద్యార్థి అభ్యసనకు పాఠశాల నాయకత్వ ప్రాముఖ్యత
## (Significance of School leadership for Student Learning)

ఉపాధ్యాయ నాణ్యత తర్వాత పాఠశాల నాయకత్వ పాత్ర రెండవ అతి ముఖ్యమైన కారకం. (Robinson et. al., 2008) పాఠశాల నాయకులు ఉపాధ్యాయులు సమర్థవంతంగా బోధించుటకు చక్కటి వాతావరణాన్ని కల్పించాలి. తగినంత మంది సిబ్బందికి, వనరులను, మరియు విద్యార్థులు అభ్యాసకులుగా వికసించేందుకు

సహకరించే అభ్యసన సంస్కృతి ఏర్పాటు చేసి ఉపాధ్యాయులకు భరోసా కల్పించాలి. ప్రధానోపాధ్యాయులు జట్లను ఏర్పాటు చేయడం, విద్యార్థులందరి విజయవంతమైన అభ్యసనకు దృష్టిని కేంద్రీకరించడం, ఉపాధ్యాయులలో నాయకత్వాన్ని పెంచడం, ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు సహాయపడటం, మరియు పాఠశాల అభివృద్ధికి సమాచారాన్ని ఉపయోగించడం చేయగలగాలి. అలాగే ఉపాధ్యాయులు వారి బోధన అభ్యసనాన్ని పెంపొందించేందుకు ప్రేరేపించాలి. సవాళ్ళతో పాఠశాలలు ప్రారంభమైనప్పుడు మరియు రూపాంతరం చెందాల్సిన అవసరం ఉన్నప్పుడు పాఠశాల నాయకత్వం చాలా ముఖ్య పాత్ర పోషించాల్సి ఉంటుంది. సంక్షిప్తంగా, విజయవంతమైన పాఠశాల నాయకులు భాగస్వామ్య దృష్టిని నిర్మించడం, బోధనాభ్యసన పరిస్థితులను మెరుగుపరచడం, ఫలితాలను సాధించడం మరియు విద్యార్థుల అభ్యసనానికి భరోసా ఇవ్వడం చేస్తారు.

## విద్యార్థుల అభ్యసనంపై పాఠశాల నాయకత్వం ప్రభావాలు : విభిన్న భావనల నమూనాలు : (Effects of school leadership on student learning : Different conceptual models)

(Robinson et. al., 2008) అనేక పరిశోధనలు, అధ్యయనాలను అధ్యయనం చేసిన తరువాత పాఠశాల నాయకత్వం విద్యార్థుల అభ్యసనపై నాలుగు రకాల ప్రభావాలు చూపుతుందని ప్రతిపాదించాడు. అవి ప్రత్యక్ష ప్రభావం, మధ్యవర్తిత్వ ప్రభావం, పరస్పర ప్రభావం మరియు విలోమ ప్రభావం. ఈ విభాగంలో, మన సందర్భంలో మరింత సందర్భోచితమైన మొదటి మూడు ప్రభావాల గురించి చర్చిద్దాం.

### ప్రత్యక్ష ప్రభావం (Direct effect)

పాఠశాల నాయకత్వం విద్యార్థుల అభ్యసనాన్ని నేరుగా ప్రభావితం చేస్తుందని సూచిస్తోంది. (మొదటి బొమ్మను చూడండి) అయితే, ఈ రకమైన ప్రభావం పాఠశాల నాయకుడు ఉపాధ్యాయులకు అదనంగా మద్దతును మరియు మార్గదర్శకత్వాన్ని ఇవ్వడానికి అదనంగా కొన్ని తరగతులకు బోధిస్తాడు. పాఠశాల నాయకుడు తరగతి గదుల్లో సమర్థవంతమైన బోధనాభ్యసన ప్రక్రియలను నిర్ధారించడానికి మొత్తం పాఠశాలలో అనుకూలమైన పరిస్థితులను సృష్టిస్తాడు. పిల్లలు నేర్చుకుంటారు.




**మొదటి బొమ్మ : ప్రత్యక్ష ప్రభావం**

### మధ్యవర్తిత్వం ప్రభావం (Mediated effect)

పరోక్ష లేదా మధ్యవర్తిత్వ ప్రభావంలో పాఠశాల నాయకత్వం కాకుండా రెండు లేదా అంతకంటే ఎక్కువ అంశాలు/చరాలు (వేరియబుల్స్) కూడా విద్యార్థుల అభ్యసనాన్ని ప్రభావితం చేస్తాయి. ఉదాహరణకు పాఠశాల నాయకత్వం ఉపాధ్యాయ నాణ్యత ద్వారా విద్యార్థుల అభ్యసనాన్ని ప్రభావితం చేస్తుంది (రెండవ బొమ్మ). ఈ మధ్యవర్తిత్వం ఇంకా అనేకరకాలుగా జరుగుతుంది – పాఠశాలల్లో ఉపాధ్యాయ నాణ్యతను

పెంపొందించడానికి విద్యామద్ధతును అందించే ఇతర వ్యవస్థ నాయకులైన క్లస్టర్ రిసోర్స్/బ్లాక్ రిసోర్సు అనుసంధానకర్తలు మొ॥వారు.




**రెండవ బొమ్మ : మధ్యవర్తిత్వ లేక పరోక్ష ప్రభావం**

## పరస్పర ప్రభావం (Reciprocal Effect)

పాఠశాల నాయకత్వం, విద్యార్థుల అభ్యసనాన్ని ప్రభావితం చేస్తుంది. అదేవిధంగా విద్యార్థుల అభ్యసనం కూడా పాఠశాల నాయకత్వంపై ప్రభావం చూపుతుంది. పరస్పర ప్రభావం క్రింద ఇవ్వబడిన 3వ బొమ్మలో చుక్కల రూపంలో చూపించబడింది. పాఠశాల నాయకత్వం చేసిన కృషివల్ల విద్యార్థుల అభ్యసనం స్థాయిలలో మార్పు వస్తుంది. దీనిని ముందుకున్న బాణం సూచిస్తుంది. ఈ సంబంధాన్ని 1 మరియు 2 వ బొమ్మల నుండి మీరు ముందే అర్థం చేసుకున్నారు. పరస్పర ప్రభావంలో మార్పును తీసుకురావడానికి పాఠశాల నాయకులు మరియు ఉపాధ్యాయుల కూడా ప్రేరేపిత మవుతారు. అయితే పాఠశాల నాయకుడు ప్రయత్నాలు చేస్తూ ఉన్నప్పటికీ విద్యార్థుల అభ్యసన స్థాయిలలో తేడాలు ఇంకా కొనసాగవచ్చు. కొంత మంది పిల్లలు ఇప్పటికీ వారి గ్రేడ్ సామర్థ్యాల కంటే తక్కువ పనితీరు కనబరుస్తూ ఉండచ్చు. మరోమాటలో చెప్పాలంటే, విద్యార్థుల అల్ప అభ్యసన స్థాయిలు, పాఠశాల నాయకుల, ఉపాధ్యాయుల ప్రయత్నాలు సరిపడినంతగా లేవు అని సూచిస్తున్నాయి. ఇది పాఠశాల నాయకుల మరియు ఉపాధ్యాయులకు పరిపుష్టిని (feed back) అందించి, విద్యార్థుల అభ్యసనాన్ని పెంపొందించుటానికి, పాఠశాల నాయకుడు మరియు ఉపాధ్యాయులు వారి వ్యూహాలు మరియు ఆచరణలను మార్పు చేసుకునేందుకు సహకరిస్తుంది. దీనిని వెనుకనున్న బాణం సూచిస్తుంది. కనుక, ఈ సందర్భంలో పాఠశాల నాయకత్వం మరియు విద్యార్థుల అభ్యసన మధ్య సంబంధం పరస్పర స్వభావం కలిగి ఉంది.




**మూడవ బొమ్మ : పరస్పర ప్రభావం**

## విద్యార్థుల అభ్యసనాన్ని మెరుగు పరచడానికి విద్యానాయకత్వం

## (Acadamic Leadership for improving student learning)

పాఠశాల బోధనాభ్యసన కార్యక్రమాన్ని పరివర్తింప జేయడానికి పాఠశాల నాయకునికి ఉండే జ్ఞానం, నైపుణ్యాలు, వైఖరుల సమూహాన్ని సూచించేదే విద్యా నాయకత్వం. ఈ ప్రక్రియ ఈ కిందివాటికి దారి తీస్తుంది.

1) విద్యార్థుల అభ్యసనాన్ని మెరుగు పరచడం

2) ఉపాధ్యాయుల వృత్తిపరమైన అభివృద్ధి

ఒక పాఠశాల నాయకుడు తన పాత్రను విద్యానాయకునిగా ఊహించుకొని, ప్రతి విద్యార్థి అభ్యసించ గలుగుతాడని, పురోగతి సాధిస్తాడని, ఉపాధ్యాయులు తమ బోధన అభ్యాసన సామర్థ్యాలను, జ్ఞానాన్ని, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటారని గట్టిగా నమ్ముతాడు. పాఠశాల నాయకుడు కూడా ఉపాధ్యాయుని బోధనాభ్యసన కార్యక్రమానికి మద్ధతును, మార్గదర్శకత్వాన్ని ఇస్తాడు. ప్రాథమిక, ప్రాథమికోన్నత లేక ఎలిమెంటరీ పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులకు కూడా బోధనా తరగతులను నిర్వహిస్తాడని మీకు కూడా తెలుసు. కనుక వారు వారిని ఒక ఉపాధ్యాయుడిగా, పాఠశాల నాయకుడిగా అర్థం చేసుకోవడం ముఖ్యం. ప్రధానోపాధ్యాయుడు ఒక ఉపాధ్యాయుని పాత్రను పోషించడం అతనికి ప్రయోజనమే. వివిధ నేపధ్యాలు గల విద్యార్థుల సముదాయంలో, విభిన్న అభ్యసన అవసరాలుగల విద్యార్థులతో వ్యవహరించేటప్పుడు ఉపాధ్యాయునిగా ఎదుర్కొంటున్న సవాళ్ళను తెలుసుకుంటాడు. అదనంగా, ఒక పాఠశాల అధిపతిగా పాఠశాలలోని ఇతర ఉపాధ్యాయుల ప్రతితరగతిలోని బోధన అభ్యసన స్థితి అన్ని సబ్జెక్టులలో మెరుగుపరచడానికి విద్యా సహకారం మరియు పర్యవేక్షణను అందించాలి.

ఒక విద్యా నాయకుడిగా నీ పాత్రను అర్థం చేసుకోవాలంటే నువ్వు మూడు విభాగాలు సమగ్రంగా అవగాహన చేసుకోవలసిన అవసరం ఉంది.

1) క్రియాశీల అభ్యసన సూత్రాలపై సమగ్ర దృక్పథాన్ని అభివృద్ధి చేసుకోవడం.

2) ఒక పాఠశాల అధిపతిగా బోధనాశాస్త్ర విషయ జ్ఞానాన్ని అర్థం చేసుకోవడం.

3) పాఠశాల విద్యా పర్యవేక్షణ.

## క్రియాశీల అభ్యసన సూత్రాల దృక్పథాన్ని అభివృద్ధి చేసుకోవడం

**(Developing a persception on active learning principles)**

విద్యార్థుల అభ్యసనం భయ రహిత వాతావరణంలో నిర్వహించాలి. పిల్లలు వారి గరిష్ఠ స్థాయి శక్తిని బహిర్గతం చెయ్యడానికి సాధికారతనివ్వడం, విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాల అభివృద్ధి మరియు ప్రశ్నించే మనస్తత్వాలకు పాఠశాలలు వేదిక కావలసిన అవసరముంది. ఈ విధంగా వారు సమర్థులైన పౌరులుగా ఎదిగి సమాజంలో అర్థవంతమైన భాగస్వామ్యాన్ని ఇవ్వగలుగుతారు. సురక్షితమైన భద్రతగల, విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలను, ప్రశ్నించే అభివృద్ధి చేసే అభ్యసన వాతావరణాన్ని నువ్వు ఎలా తేగలవు? ఈ ప్రశ్నకు సమాధానం : పిల్లలను బట్టీ అభ్యసనానికి దూరంగా ఉంచి, వారు ఆనందంగా అభ్యసించే వాతావరణాన్ని కల్పించడమే. ఈ రకమైన బోధనా పద్ధతిలో అభ్యసన కేంద్రం శిశువు. ఇందులో పిల్లలు కేవలం బోధన వినరు దానికి బదులు వారు ఉన్నత శ్రేణి ఆలోచనలు, పనులలో నిమగ్నమవుతారు. ఈ విధమైన పద్ధతిని "శిశుకేంద్రీకృతబోధన" అంటారు. ఉపాధ్యాయులు సమాచారాన్ని అందించే బట్టీ విధానంలో

లాగా కాకుండా, శిశు కేంద్రీకృత బోధనా పద్ధతులలో ఉపాధ్యాయులు జ్ఞాన సౌలభ్య కర్తలుగా పిల్లలు సమాచారాన్ని అన్వేషించడం, అనువర్తించే వారుగా మరియు ఆచరణలో పెట్టే వారినిగా తయారుచేస్తారు.

శిశు కేంద్రీకృత బోధనలోని ఒక విభాగం క్రియాశీలక అభ్యసన. ఇది బోధనాభ్యసన విధానాలను ఆనందమయంగా, అర్థవంతంగా చేస్తుంది. ఒక పాఠశాల నాయకుడిగా నువ్వు క్రియాశీలక అభ్యసన సూత్రాలను క్షుణ్ణంగా అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. అన్ని సబ్జెక్టుల బోధనాభ్యసన కార్యక్రమంలో ఈ సాధారణ సూత్రాలను ఉపయోగించవచ్చు. క్రింద ఇవ్వబడిన వీడియో లింక్‌ను చూసి క్రియాశీల అభ్యసన సూత్రాలను వీడియోలో చూడవచ్చు.

ఆడియో వీడియో రిసోర్సుల నుండి
యువ చరిత్రకారులు వీడియోను పరిశీలించండి.
Check video link in audio-visual
resources on Young Historians

వీడియో నుండి నేర్చుకునే విషయాలను గమనించిన తర్వాత కింద ఇవ్వబడిన పట్టికలో నిష్క్రియాత్మక మరియు క్రియాశీల అభ్యసనల మధ్య భేదాలను అర్థం చేసుకోండి. తరగతిగది బోధనాభ్యసన ప్రక్రియలో క్రియాశీల అభ్యసన సూత్రాలను ఉపయోగించడానికి మీ ఉపాధ్యాయులకు ఎలా శిక్షణ ఇస్తారో తెలపండి.

| నిష్క్రియాత్మక అభ్యసన | క్రియాశీల అభ్యసన |
|---|---|
| పిల్లల సాధారణ అభ్యసన సిద్ధాంతాలతో ఉపాధ్యాయులు నిమగ్నమై ఉంటారు. | ఉపాధ్యాయులు పిల్లలు పెరిగిన, అభివృద్ధి చెందిన సామాజిక, సాంస్కృతిక మరియు రాజకీయ నేపధ్యాలను అర్థంచేసుకోవాలి. వారు అభ్యాసకుల నిజజీవిత పరిస్థితులతో పాటు సైద్ధాంతిక విచారణలో నిమగ్నమై ఉంటారు. |
| జ్ఞానం అభ్యాసకుడికి బాహ్యంగా పరిగణించబడుతుంది. అది వారు సంపాదించవలసినది. | జ్ఞానం విమర్శనాత్మక విచారణ ద్వారా బోధన, అభ్యసన, వ్యక్తిగత మరియు సామాజిక అనుభవాల భాగస్వామ్య సందర్భంలో ఏర్పడుతుంది. |
| స్వీయ అధ్యయనం మరియు స్పందనకు అవకాశం తక్కువ. | ఉపాధ్యాయులు పిల్లలను లోతైన చర్చలలోనూ స్పందనలోనూ నిమగ్నం చేస్తారు. స్వీయ అధ్యయనం మరియు విమర్శనాత్మక విచారణ కొరకు సమస్యలను గుర్తించడంలో, వ్యక్తీకరించుటలో విద్యార్థులను ప్రోత్సహిస్తారు. విద్యార్థులు వారి పరిశీలనలకు, స్పందనలను, సంఘర్షణలపై (Reflective journals) పత్రికలను నిర్వహిస్తారు. |

| | |
|---|---|
| అసైన్‌మెంట్లు, ఇంటి పరీక్షలు, క్షేత్ర పని మరియు బోధన సాధనలో వ్యక్తిగతంగా పనిచేస్తారు. | విద్యార్థులు జట్లపనిలో, ఒకరినొకరితో పరస్పర చర్య జరుపుతూ, వివిధ సబ్జెక్టు రంగాల అంతటా ప్రాజెక్టులు నిర్వహించే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తారు. జట్టు ప్రదర్శనను ప్రోత్సహిస్తారు. |
| విద్యార్థుల సామాజిక వాస్తవాలు, అభ్యాసకుడు, అభ్యసన విధానాల గురించిన అంచనాలకు అవకాశం లేదు. | సమాజంలో విద్యార్థులు తమ స్థాయిలను పరీక్షించు కోవడానికి అభ్యసన అవకాశాలు అందిస్తారు. వారి అంచనాలను తరగతి గది సంభాషణలో భాగంగా పరిగణిస్తారు. |
| విద్యార్థుల విషయ జ్ఞాన భావనలను పరీక్షించుటకు అవకాశం ఉండదు. | పునర్దర్శనానికి, పరీక్షించుటకు మరియు అపోహలను క్లిష్ట భావలను అవగాహనకు అవకాశం కల్పిస్తూ సవాళ్ళను అధిగమించడానికి నిర్మాణాత్మకమైన సహకారం అవకాశం ఉంటుంది. |
| బట్టీ అభ్యసనను ప్రోత్సహిస్తుంది. | బట్టీ అభ్యసనను నిరుత్సాహపరుస్తుంది. అభ్యసనను ఆనందమయంగా, భాగస్వామ్య కార్యకలాపంగా చేస్తుంది. అభ్యాసకుడి కేంద్రీకృత భాగస్వామ్య కృత్యాలను అభ్యసనానుభవాలైన –నాటకం, ప్రాజెక్టులు, చర్చలు, సంభాషణలు, పరిశీలన, దర్శనాలు, ఉత్పాదక పనితో అభ్యసనాన్ని అనుసంధానించడం / సమీకృతం చేయడం. |
| విలువల విద్యకు దారితీయదు. | శాంతి విలువలను పెంపొందిస్తుంది. ప్రజాస్వామ్య జీవన విధానం, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సోదరభావం, లౌకికవాదం మరియు సామాజిక పునర్ నిర్మాణంపై ఆసక్తి కలిగిస్తుంది. |

*Source: NCfTE (2009) http://ncte-india.org/ncte_new/pdf/NCFTE_2010.pdf*

### పాఠశాల నాయకునిగా బోధనాశాస్త్ర విషయ పరిజ్ఞానం – అవగాహన
### (Understanding of Pedagogical - Content knowledge as a School Head)

మునుపటి ఉప–విభాగం మీకు బోధనాభ్యసన కార్యక్రమం క్రియాశీల అభ్యసన సూత్రాలను బోధనా శాస్త్రము యొక్క సాధారణ సూత్రాలుగా తెలియజేసింది. ఈ విభాగంలో బోధనాశాస్త్ర విషయజ్ఞానం అభ్యసన ఫలితాలు మరియు పాఠశాల ఆధారిత మదింపు భావనలను మరింత అవగాహన కల్పించుకుంటారు. ఈ

మూడు విభాగాలు మీకు మిమ్మల్ని మీరు ఒక విద్యా నాయకుడిగా నిరూపించుకోవడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాల ఆధారితంగా సమర్థవంతమైన పర్యవేక్షణలను నిర్వహించడంలో సహాయపడతాయి.

బోధనాశాస్త్ర విషయ పరిజ్ఞానాన్ని (PCK : Pedagogical - content knowledge) సులభమైన పదాల్లో తెలుసుకుందాం. ఒక ప్రత్యేక రంగం సబ్జెక్టు రంగం (subject domain) సబ్జెక్టు విషయానికి నిర్ధిష్టమైన సాధారణ సూత్రాలయిన బోధనాశాస్త్ర సూత్రాల కలయికనే PCK అంటారు. అయితే PCK గూర్చి ఈ అవగాహన ఇక్కడితో పరిమితం కాదు. ఇది ఉపాధ్యాయ నేపథ్యం, విద్యార్థుల వైవిధ్యం, నేపథ్యం, విభిన్న అభ్యసన అవసరాలను లోతుగా అర్థం చేసుకోవడాన్ని కలిగి ఉంది. ఇలా తెలుసుకోవడం వలన ప్రతి పిల్లవాడు అభ్యసన పురోగతి సాధించే విధంగా బోధనాభ్యసన కార్యక్రమాలను రూపొందించవచ్చు.

## సాధారణ బోధనాశాస్త్ర జ్ఞానం (General Pedagogical Knowledge)

అభ్యసన వాతావరణం, బోధనా వ్యూహాలు, తరగతిగది నిర్వహణ, అభ్యాసకుల జ్ఞానం మరియు పిల్లలు జ్ఞానాన్ని ఎలా నిర్మించుకుంటారు. ఉదాహరణకు క్రియాశీల అభ్యసన సూత్రాలు వంటివి కలిగి ఉంటుంది.

## సబ్జెక్టు విషయ జ్ఞానం (Subject Content)

సబ్జెక్టుకు సంబంధించిన విషయ పరిజ్ఞానం లేక క్రమశిక్షణ కలిగి ఉంటుంది.

## బోధనాశాస్త్ర విషయ జ్ఞానం (Pedagogical Content Knowledge)

ఒక నిర్ధిష్ట సబ్జెక్టును కాన్సెప్ట్ మ్యాప్‌ల ద్వారా సులభంగా అర్థంచేసుకుని ఎలాబోధించాలి అనేవిషయానికి సంబంధించినది. ఆ నిర్ధిష్ట సబ్జెక్టుకు బోధనా వ్యూహాలు మరియు దృష్టాంతాల పరిజ్ఞానం భావనను రూపొందించడానికి లేదా ఒక దృగ్విషయాన్ని (phenomenon) వివరించడానికి ఉపయోగించే ఉదాహరణలు; ఆ సబ్జెక్టులో పిల్లల జ్ఞాన అవగాహన మరియు భావనల అవగాహన కాకపోవడం, విద్యార్థుల భావనల అవగాహన జ్ఞాన స్పష్టత కోసం ఉపాధ్యాయులు ప్రశ్నించి భావనలు వివరించండి; బోధనాభ్యసన సమయంలో విద్యార్థుల వైవిధ్యాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవడం మొ॥నవి. అదనంగా, పాఠశాల మరియు తరగతి గదులలో సుస్థిర అనుకూల అభ్యసన వాతావరణాన్ని సృష్టించడానికి అవసరమైన పరికరాలు, విద్యార్థుల వైవిధ్యమైన సాంస్కృతిక, సామాజిక మరియు సాహిత్య పరమైన నేపథ్యాలు, అభిరుచులు, అభ్యసనావసరాలు, వ్యూహాలు, టెక్నిక్‌ల పరిపూర్ణమైన అవగాహనకు ఈ చట్రం (frame work) పిలుపునిస్తుంది.

దీనిపై మరింత సమాచారం కొరకు వివిధ సబ్జెక్టులపై NCERT రూపొందించిన మాడ్యూల్స్ లింక్ http://itpd.ncert.gov.in/ శోధించండి/చూడండి/ వీక్షించండి.

ఆడియో వీడియో రిసోర్సుల నుండి బోధాన శాస్త్ర విషయ పరిజ్ఞానానికి సంబంధించిన వనరు వీడియోను పరిశీలించండి.
Check video link in audio-visual resources on Pedagogical-Content Knowledge

**బోధనాభ్యసన సబ్జక్టుల విషయ పరిజ్ఞానం**

- పరిసరాల విజ్ఞాన బోధన (Pedagogy of Environmental Studies)
- విజ్ఞాన శాస్త్ర బోధన (Pedagogy of Science)
- గణితశాస్త్ర బోధన (Pedagogy of Mathematics)
- సాంఘిక శాస్త్ర బోధన (Pedagogy of Social Science)
- భాషల బోధన (Pedagogy of Languages)

ఒక పాఠశాల నాయకుడిగా మీ పాఠశాల బోధనాభ్యసన కార్యక్రమాలను పర్యవేక్షించగలుగుటకు PCK యొక్క వివిధ సబ్జక్టు రంగాల గురించిన ప్రాథమిక అవగాహన నీకు ఉండాలి. ఎలిమెంటరీ స్థాయి (ప్రాథమిక/ప్రాథమికోన్నత) లో నీకు పాఠశాల చిన్నదిగా, తక్కువ ఉపాధ్యాయులతో ఉంటుంది కనుక ఇది సాధ్యమే. అటువంటి సందర్భంలో మీ ఉపాధ్యాయులతో పాటుగా నువ్వుకూడా తరగతిని బోధించడానికి ఎక్కువ సమయం గడపవచ్చు. కనుక, సబ్జెక్టు రంగాల లోతైన అవగాహన ఉపాధ్యాయులకు ఎంత ముఖ్యమో నీకు కూడా అంతే ముఖ్యం. పైన ఇచ్చిన మాడ్యూలు జాబితాలో ప్రతీ సబ్జెక్టుకు, తరగతుల వారీగా అభ్యసన ఫలితాలు నిర్వహించబడ్డాయి. మీ పాఠశాలలో బోధనాభ్యసన ప్రక్రియ పరివర్తన కూడా విద్యార్థుల అభ్యసన, పురోగతికి అనివార్యం కాబట్టి అయితే, విద్యార్థులు కనుక నిర్ధిష్ట సబ్జెక్టులలోను మరియు జ్ఞానం, నైపుణ్యాలు, సామర్థ్యాలు పొందుతున్నారంటే మనం గ్రేడ్లు, మార్కులకు అతీతంగా వెళ్ళి మూల్యాంకనం చెయ్యవలసి ఉంటుంది. మీ అవగాహన కొరకు అభ్యసన ఫలితాలు మరియు పాఠశాల ఆధారిత మదింపుల భావన తెలుసుకుందాం.

## అభ్యసన ఫలితాలు అంటే ఏమిటి? (What are learning outcomes?)

బట్టీ పట్టి గుర్తుపెట్టుకునే విధానానికి స్వస్తిచెప్పి, వాటికి దూరంగా జరిగి, సామర్థ్యాధారిత మదింపుకు ప్రాధాన్యతనివ్వాలి. ఉపాధ్యాయులు మొత్తం వ్యవస్థను అర్థ ంచేసుకోవడానికి, పిల్లలు ఏడాది పొడుగునా ఒక నిర్ధిష్టమైన తరగతిలో జ్ఞానము, నైపుణ్యాలు, సామాజిక వ్యక్తిగత లక్షణాలలో మార్పు, వైఖరుల పరంగా ఏమి సాధించారు? అనే విషయాలను, మొత్తం వ్యవస్థను ఉపాధ్యాయులు అర్థం చేసుకోవటానికి NCERT అభ్యసన ఫలితాలతో ముందుకు వచ్చింది. అభ్యసన ఫలితాలు అనేవి పిల్లలు ఒక నిర్ధిష్ట తరగతి లేక కోర్సు చివరకు పొందవలసిన జ్ఞానం మరియు నైపుణ్యాలను గురించి తెలియజేస్తాయి. వీటిని ఉపాధ్యాయులు పిల్లల అభ్యసన పెంపుదలకు అమలు పరచవలసిన బోధనాశాస్త్రముల ద్వారా మద్దతు నివ్వబడతాయి. ఇవి విధాన ఆధారిత ప్రకటనలు. ఇవి సంపూర్ణ అభివృద్ధి స్కేలుపై పిల్లవాడి ప్రగతి మదింపుకు కొలవదగిన గుణాత్మక లేక పరిమాణాత్మక పద్ధతిలో చెక్‌పాయింట్సుని అందిస్తాయి.

**పరిసరాల విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన రెండు అభ్యసన ఫలితాల ఉదాహరణలు దిగువ కలవు పరిశీలించాలి**

1) విభిన్న వయస్సుల ప్రజల సమూహాలకు అభ్యాసకుని ఆహార అవసరం, జంతువులు మరియు పక్షులు, ఆహారం మరియు నీటి అందుబాటు, ఇంటివద్ద మరియు చుట్టుపక్కల నీటి వినియోగం గురించి వివరిస్తాడు.

2) అభ్యాసకుడు మాట్లాడడం/రాత/ఇతర మార్గాల ద్వారా కుటుంబ సభ్యుల పాత్రలు, కుటుంబసభ్యుల పాత్రలు, కుటుంబ ప్రభావాలు (లక్షణాలు/గుణాలు/అలవాట్లు/ఆచరణలు) కలిసిమెలసి జీవించడం యొక్క అవసరం వివరిస్తాడు.

పైన చెప్పబడిన అభ్యసన ఫలితాలను పొందుటకు అభ్యాసకులకు జట్లలోనూ, సమూహాలలోనూ, వ్యక్తిగతంగాను పని చెయ్యడానికి అవకాశాలను అందించాలి. వారిని తక్షణ పరిసరాలను పరిశీలించి, పరిశోధించేలా ప్రోత్సహించాలి; చెప్పడం/వ్రాతపూర్వకంగా/బొమ్మలు గీయడం/సంజ్ఞల ద్వారా వ్యక్తపరచి నమోదు చెయ్యాలి. పిల్లలను పెద్దలతో చర్చించేందుకు అనుమతినివ్వాలి. వివిధ ప్రదేశాలను సందర్శించి, వారికి నచ్చిన విషయం మీద సమాచారాన్ని సేకరించి, వారు కనుగొన్న విషయాలను సమూహాలలో చర్చించాలి. ఎలిమెంటరీ స్థాయిలో అభ్యసన ఫలితాలు ప్రత్యేక అవసరాలుగల పిల్లలు (CWSN, Children with special needs) మరియు వెనుకబడిన వర్గాల సమూహాలతో సహా అందరి విద్యార్థులకు సమర్థవంతమైన అభ్యసన అవసరాలను అందించడానికి సంబంధించినవి. ఇవి పాఠ్యవిభాగాలకు అభివృద్ధి చేయబడినాయి. అవి – పరిసరాల విజ్ఞానం, విజ్ఞాన శాస్త్రం, గణితం, సాంఘిక శాస్త్రం మరియు భాషలు. ఈ అభ్యసన ఫలితాలు పాఠ్య బోధన లక్ష్యాలు మరియు బోధనాశాస్త్ర విధానాలతో జత చేయబడ్డాయి.

**వెనుకబడిన సమూహాలకు చెందిన పిల్లల అభ్యసన అమలుకు సంబంధించిన సూచనలు**

1. అభ్యసన కార్యక్రమంలో వారి భాగస్వామ్యాన్ని నిర్ధారించుకోండి. మరియు ఇతర పిల్లలకు చేసినట్లుగానే వారికి అభ్యసన సహకారం అందించండి. పిల్లలను పోల్చడం మానుకోండి.
2. పాఠ్యప్రణాళిక మరియు అభ్యసన వాతావరణాన్ని వ్యక్తిగత అవసరాలకు అనుకూలంగా సవరించండి.
3. వివిధ విషయ విభాగాలలో స్వీకరించిన కార్యకలాపాలను / కృత్యాలను అందించండి.
4. వయస్సు మరియు అభ్యసన స్థాయిల కనుగుణంగా పాఠ్యపుస్తకాలు మరియు బోధనసామగ్రి అందుబాటులో ఉంచండి.
5. తరగతి గదుల సముచిత నిర్వహణ; ఉదా : శబ్దం, కాంతి మొ॥నవి
6. సమాచార భావప్రసార సాంకేతికతను, వీడియో లేక డిజిటల్ ఫార్మాట్లు / వనరులు ఉపయోగించడం ద్వారా అదనపు మద్దతును అందించండి.

7. చలన పరికరాలు (వీల్‌ఛైర్, క్రచస్, వైట్‌కేన్), వినికిడి పరికరాలు (hearing aids), ఆప్టికల్ లేదా నాన్–ఆప్టికల్ పరికరాలు, విద్యాపరికరాలు (టేలర్ ఫ్రేమ్, అబాకస్ మొ॥నవి).

8. దివ్యాంగుల బలాలు మరియు బలహీనతల గురించి ఇతర పిల్లలను చైతన్య పరచాలి / దివ్యాంగుల పట్ల సహానుభూతి కలిగి ఉండేలా ప్రోత్సహించాలి.

9. మదింపులను విజయవంతంగా పూర్తిచేయుటకు అదనపు సమయాన్ని, తగిన పద్ధతులను ఎంచుకోవడం.

10. ఇంటిభాష పట్ల మరియు సామాజిక –సాంస్కృతిక పరిసరాల పట్ల గౌరవముండటం. (సంప్రదాయాలు మరియు ఆచార పద్ధతులు మొ॥నవి)

ఈ విధంగా అభ్యసన ఫలితాలు తరగతి వారీగా సాధించాల్సిన లక్ష్యాలు. ఇవి కొలవదగిన గుణాత్మక మరియు పరిమాణాత్మక పద్ధతులు. పిల్లల సమగ్ర అభివృద్ధి కొరకు ఆశించిన సంపూర్ణ అభ్యసన పరంగా పిల్లల పురోగతిని మదింపు చేస్తాయి. ఉపాధ్యాయులు పాఠ్యపథకాలను రూపొందించే సమయంలో సందర్భోచిత వనరులను మరియు తగిన అభ్యసన విధానాలను ఉపయోగించాలి. సమ్మిళిత తరగతి గదిలో అభ్యాసకుల అవసరాలకు అనుగుణంగా వివిధ అభ్యసన పరిస్థితులు/అవకాశాలను అందించేందుకు ప్రోత్సహించాలి. అయితే, ఒక తరగతి కొరకు సబ్జెక్టు పరంగా చెప్పబడిన అభ్యసన ఫలితాలు విడిగా అర్థం చేసుకోకుండా, పిల్లవాడి సంపూర్ణ అవగాహనకు మొత్తంగా తీసుకోవాలి. అదేవిధంగా, ప్రతి పాఠ్య విభాగంలో నిర్వచించబడిన అభ్యసన ఫలితాలు పాఠ్య విభాగాలు మరియు స్థాయిల అంతటా ఒక దానిపై మరొకటి నిర్మించబడి ఉంటాయని అర్థం చేసుకోవడం ప్రధానం.

ప్రధానోపాధ్యాయులు NCERT తయారుచేసిన ఎలిమెంటరీ స్థాయిలో అభ్యసన ఫలితాల విమర్శనాత్మక పత్రం http://ncert.nic.in/ వద్ద పొందవచ్చు. మాడ్యూల్స్ జాబితాలో ఇంతకు ముందు ఇవ్వబడిన గ్రేడ్ల వారీగా మరియు సబ్జక్టుల వారీగా అభ్యసన ఫలితాలను కూడా పొందవచ్చు. ఎలిమెంటరీ స్థాయి వరకు ప్రతి తరగతి అభ్యసన ఫలితాలు, భాషలు (హిందీ, ఆంగ్లం, ఉర్దూ), గణితశాస్త్రం, పరిసరాల విజ్ఞానం, విజ్ఞాన శాస్త్రం మరియు సాంఘిక శాస్త్రం ఎలిమెంటరీ స్థాయి అభ్యసన ఫలితాల పత్రంలో ఉన్నాయి. ఈ పత్రము భాగస్వామ్యులందరికీ ప్రత్యేకంగా తల్లిదండ్రులు/సంరక్షకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీలకు అవగాహన కల్పించాలి.

## పాఠశాల ఆధారిత మదింపు అనగానేమి? (What is School based Assessment)

పాఠశాల ఆధారిత మదింపు అనేది విస్తృత విద్యలో బోధనాభ్యసన ప్రక్రియలో పొందుపరచబడిన, 'అభ్యసన కొరకు మదింపు మరియు అభ్యసనలో మదింపు' తత్త్వం. పాఠశాల ఆధారిత మదింపు అంటే పాఠశాలలో, పాఠశాల ఉపాధ్యాయులచే, పాఠశాల విద్యార్థుల మదింపు. ఇది వివిధ రకాల సబ్జెక్టులలో ఏడాదిలో మరియు ఏడాది చివర పిల్లల యొక్క పనితీరును మదింపు చేసే ఒక పద్ధతి. గ్రేడులు మార్కులు ఆధారంగా అభ్యసనలో బలాలు మరియు అంతరాల గురించిన సమాచారం; అలాగే అంతరాలు ఎందుకు,

అభ్యసనలో వాటిని ఎలా పరిష్కరించాలి అనే సమాచారం ఏమీ ఇవ్వవు. పిల్లల పురోగతిని మార్కులు లేక గ్రేడులు రూపంలో వారితో పంచుకునేటప్పుడు, అభ్యసనలోని బలాలు మరియు బలహీనతల గురించి వివరించకుండా, వారిని A గ్రేడర్స్‌గాను, B గ్రేడర్స్ మొ॥ గుర్తిస్తున్నామని మనం తెలుసుకోవాలి. అంతేకాకుండా, ముఖ్యంగా చిన్నపిల్లలకు బాహ్య మరియు కేంద్రీకృత పరీక్షలు తరచుగా నిర్వహించడం వల్ల పిల్లలు ఒత్తిడికి గురి అవుతున్నారని కూడా మనం ఇక్కడ గమనించాలి.

## మదింపు : ఏమిటి, ఎందుకు, ఎలా? (Assessment : What, Why and How?)

మదింపు ప్రధాన లక్ష్యం పిల్లల అభ్యసన అవసరాలను అర్థం చేసుకుని, వారి బలాలను పెంచుకోవడానికి తోడ్పడడం. వారి అభ్యసనలో ఏమైనా అంతరాలు/లోపాలు ఉంటే వాటిని అధిగమించడానికి, పెంచుకోవడానికి తోడ్పడడం. మదింపు 'ఏమిటి, ఎందుకు, ఎలా' అనేది అర్థం చేసుకోవటానికి ఈ కింది వాటిని ఒకసారి పరిశీలిద్దాం.

1. మదింపు ప్రమాణాలేమిటి?
2. ఇవి ఏ ప్రయోజనాలు సాధిస్తాయి?

ఈ ఉపవిభాగం ప్రమాణాలను వివరిస్తుంది. అనగా అభ్యసన ఫలితాలు, మదింపు ముఖ్య లక్షణాలు మరియు తరగతిగది, పాఠశాల ఆధారిత మదింపు వ్యూహాలని ఉపయోగించి పిల్లల అభ్యసన, అభివృద్ధిని ఎలా పరిశీలించవచ్చు అనే వివరాల ఆవశ్యకతను తెలుపుతుంది.

## అభ్యసన ఫలితాలు : మదింపు ప్రమాణాలు (Learning outcomes : the criteria of assessment)

అభ్యసన మదింపు ఏవిధమైన అభ్యాసం కోరుకుంటారు అని అర్థం చేసుకోవడం మాత్రమే కాకుండా మదింపు ప్రమాణాలు కూడా అర్థంచేసుకోవాలి. భాగస్వామ్యుల స్థూల లేదా పాఠశాల ఆధారిత మదింపు తరచుగా నిర్వహిస్తారు. కానీ వాటిల్లో స్పష్టత ఉండదు. ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకములనే పూర్తి పాఠ్య ప్రణాళికగా పరిగణించి యూనిట్ చివర ఇచ్చిన అభ్యాసాలలో ఉన్న ప్రశ్నలు ఉపయోగించి పిల్లలను మదింపు చేస్తారు. అయితే, పరీక్ష మరియు సాధనా సర్వేలు కొన్ని బహుళైచ్ఛిక ప్రశ్నలను స్పష్టమైన హేతుబద్ధత లేకుండా, పిల్లల ప్రతీ సామర్థ్యం వెనుక ఉన్న అభ్యసన ఏంటో తెలుసుకోకుండా మదింపు చేస్తాయి. సబ్జక్టువారీ అభ్యసన ఫలితాలు ప్రతీతరగతికీ జిల్లా/రాష్ట్ర/జాతీయ స్థాయిలలోని అభ్యసన ప్రమాణాలను వివిధ భాగస్వామ్యులకు మాత్రమే తెలియజేయడం కాకుండా పాఠశాల స్థాయిలో కూడా తెలియజేయాలి. – అంటే, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు/సంరక్షకులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, రాష్ట్రస్థాయి విద్యాధికారులు. వీరంతా వారి పాత్రపట్ల అప్రమత్తంగా, బాధ్యతగా ఉండటంతో పాటుగా నాణ్యమైన విద్య భరోసావైపు వారి ప్రయత్నాలను నిర్దేశించాలి. కనుక, స్పష్టంగా నిర్వచించిన అభ్యసన ఫలితాలు, వివిధ పాఠ్యవిభాగాల్లో ఫలితాల సాధన కోసం వివిధ భాగస్వామ్యుల బాధ్యత, జవాబుదారీతనాన్ని మార్గనిర్దేశం చేసి భరోసా ఇవ్వగలవు.

## మదింపు ఉద్దేశ్యం : అభ్యసన కొరకు మదింపు

**(Purpose of Assessment : Assessment for learning)**

- మదింపు బోధనాభ్యసనలో అంతర్భాగం. అభ్యసన సమయంలో నిరంతరం జరుగుతుంది. పక్షపాతం లేకుండా సంపూర్ణంగా ఉండటానికి, ఇది బహుళ సాక్ష్యాధారిత మదింపుగా మారాల్సిన అవసరం ఉంది. దీనికి వివిధ ఆధారాల నుండి సమాచారం సేకరించడం అవసరం. ఈ సమాచార సేకరణ అభ్యసనం వివిధ అంశాలైన జ్ఞానం, పనితీరు, నైపుణ్యాలు, అభిరుచులు, వైఖరులు, మరియు ప్రేరణ వంటి కార్యకలాపాలలో పిల్లలు తరగతిగది వెలుపల మరియు లోపల భాగస్వాములకు ఉపయోగపడుతుంది. ఇది ఉపాధ్యాయునికి అభ్యసన లోపాలను/అంతరాలను అర్థంచేసుకోవడమే కాకుండా ఉపాధ్యాయులు వారి బోధనాభ్యసనను విద్యార్థుల అభ్యసన శైలి మరియు అవసరాలకనుగుణంగా ప్రతిస్పందిస్తూ సమీక్షించడం మరియు మార్చుకుంటారు. ఇది విద్యార్థులు ప్రణాళిక, లావాదేవీలలో, బోధనాభ్యసన కార్యక్రమంలోను భాగస్వామ్యులుగా కలిగి ఉంది. ఆ విధంగా విద్యార్థుల, ఉపాధ్యాయుల అభిప్రాయాలను ఇవ్వడం మరియు స్వీకరించడం కలిగిఉంది.

- ఇది విద్యార్థుల బోధనాభ్యసన ప్రక్రియ జరిగేటప్పుడు చేసిన పనిని విమర్శనాత్మకంగా మదింపు చేయడానికి, ప్రతిబింబించడానికి మరియు విశ్లేషించడానికి మరియు వారి బలాలు, బలహీనతలు గుర్తించడానికి అవకాశాలను, సమయాన్ని అందించాలి. తమకు తాము అంచనా వేయడానికి మరియు తోటివారిపని, ఏ సమూహ పనిపై ప్రతిబింబించేందుకు వారికి ప్రోత్సహించవచ్చు. అభ్యసన ఒక మదింపుగా పిల్లలలో విశ్వాసాన్ని పెంచుతుంది. జీవితకాల అభ్యసనకు సామర్థ్యాల అభివృద్ధికి సహాయపడుతుంది. ఇది బోధనాభ్యసన సమయంలో కూడా జరుగుతుంది.

- గుర్తించిన విద్యా ప్రణాళిక గమ్యాలు, లక్ష్యాల ఆధారంగా విద్యార్థుల ప్రక్రియా నైపుణ్యాలు (process skills) అభ్యసన సూచికలు (learning indicators) మరియు అభ్యసన ఫలితాలు (learning outcomes) ఆధారంగా విద్యార్థుల అభ్యసన ప్రగతిని గుర్తించే గీటురాయిగా (bench mark) ఉపయోగించ్చు. అనగా, వివిధ సబ్జెక్టు విభాగాలు, నైపుణ్యాలు, అభిరుచులు, వైఖరులు మరియు ప్రేరణ, పనితీరుతోపాటు పాఠ్యప్రణాళిక అన్ని అంశాలపై పాఠ్యలక్ష్యాలు, విద్య మరియు విద్యేతర విభాగాలుగా విభజించకుండా సంపూర్ణ పద్ధతిలో సమాచారాన్ని అందిస్తుంది.

- ఉపాధ్యాయులు అభ్యసనాధారిత ప్రక్రియలపై వ్యక్తిగత/సమూహ/స్వీయ లేక తోటివారి మదింపు నుండి సమాచారాన్ని ఉపయోగించి సాక్ష్యాలను సేకరించి, విద్యార్థుల పురోగతి పటాన్ని గీస్తారు. ప్రతి పిల్లవానికి ఒక ప్రొఫైల్‌ను నిర్వహించవచ్చు. దానిని పిల్లవాని మునుపటి పనితీరుతో, ఇప్పటి పని తీరుని పోల్చి, విద్యార్థి ప్రగతిని సంకలనం చెయ్యవచ్చు. విద్యార్థి డైరీ /లాంగ్ పుస్తకంలో, నోటుపుస్తకాలలో విద్యార్థి వ్యాఖ్యానాలు/వర్క్‌షీట్‌లు/ప్రాజెక్టులు మొ॥వి). విద్యార్థికి అవసరమైనప్పుడు ప్రతి ఒక్కరి ప్రగతిని పర్యవేక్షించవచ్చు. పిల్లల అభ్యసన మరియు ప్రగతిని మెరుగుపరచే సహాయం చెయ్యడానికి దీనిని అర్థవంతంగా

ఉపయోగించాల్సిన అవసరముంది. -- మాడ్యూలు 4 నుండి తీసుకున్న సారాంశాలు, పాఠశాల ఆధారిత మదింపు, NISHTHA కొరకు NCERT.

మీరు బోధనాశాస్త్ర విషయ పరిజ్ఞానం, అభ్యసన ఫలితాలు మరియు అభ్యసన కొరకు మదింపు భావనను చదివి, అర్థం చేసుకున్నారు. పాఠశాలలో బోధనాభ్యసన ప్రక్రియలు శిశుకేంద్రీకృత బోధన, క్రియాశీల అభ్యసన సూత్రాలు మరియు వివిధ సబ్జెక్టుల బోధనా శాస్త్ర విషయ పరిజ్ఞానం లోతైన అవగాహన ఆధారంగా రూపొందించకపోతే విద్యార్థుల అభ్యసనం లేక విద్యార్థుల అభ్యసన ఫలితాలు మెరుగుదల సాధ్యం కాదు. ఒక పాఠశాల నాయకుడిగా బోధనాభ్యసన ప్రక్రియల ప్రాథమిక సిద్ధాంతాలపై స్వీయ మరియు ఉపాధ్యాయుల బోధనాభ్యసన ప్రక్రియలపై, ప్రాథమిక భావనలపై అవగాహన కల్పించాలి. పాఠశాల నాయకునిగా స్వీయ, మరియు ఇతర ఉపాధ్యాయుల వ్యక్తిపర అభివృద్ధికి, బృంద నిర్మాణం (team building) తల్లిదండ్రులలోను, సమాజ సభ్యుల భాగస్వామ్యంతో బోధనాభ్యసన ప్రక్రియలో సమగ్ర పరివర్తనకు కృషి చేయాలి. తరగతి గది ప్రక్రియలపై దృష్టి పెట్టడం మాత్రమే కాకుండా ఉపాధ్యాయులను వృత్తి పరంగా ఎదిగే విధంగా విద్యార్థులు అభ్యసన ప్రగతి సాధించే విధంగా చూడాలి. ఉదాహరణకు ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల యాజమాన్య సంఘ సభ్యులతో వారిని ప్రభావంతమైన బృందం వ్యక్తిగత, సామాజిక లక్షణాలు (personal social qualities) పెంపొందించడంపై ప్రధానంగా దృష్టి పెట్ట గలిగితే ఇది పిల్లల సర్వతోముఖాభివృద్ధిపై బలీయమైన ప్రభావాన్ని చూపిస్తుంది. సామాజిక వనరులను బోధనాభ్యసన ప్రక్రియలలో వినియోగించగలిగితే పిల్లలకు మరింత ఉత్తమమైన అభ్యసనానుభవాలను కల్పించవచ్చు. అదే విధంగా పాఠశాల తల్లిదండ్రులతో మరింత బాగా అనుసంధానం కాగలిగితే మరింత బాగా విద్యార్థుల అభ్యసనం మెరుగుపడుతుంది. పాఠశాలల్లో నవ్యావిష్కరణల అమలుకు ఉపాధ్యాయులను ప్రేరేపిస్తే విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు నూతన ఆలోచనలు, సృజనాత్మక ఆలోచనలతో అభ్యసనాన్ని అభివృద్ధి చేసుకుంటూ ప్రయోగాలు, అన్వేషణలు చేస్తారు.

## పాఠశాలలో విద్యా విషయాల పర్యవేక్షణ (Academic Supervision in School)

పాఠశాల నాయకుడిగా మీరు ఇదివరకే క్రియాశీలక అభ్యసనం (active learning) మరియు అభ్యసన బోధనాశాస్త్ర విషయ పరిజ్ఞానం (pedagogical content knowledge) అనగా ఏమో మౌళిక అవగాహన పొంది ఉన్నారు. అలాగే అభ్యసన ఫలితాలు అంటే ఏమిటి, అభ్యసన కొరకు మదింపు (assessment for learning) అంటే ఏమిటో మీకు తెలుసు. మీ తదుపరి పాత్ర ఇది.

- మొదటిది మీరు నూతనంగా పొందిన ఈ సూత్రాలను తరగతి ప్రక్రియలలో పిల్లల అభ్యసనాభివృద్ధికి వినియోగించాలి.
- రెండవది మీ పాఠశాల ఉపాధ్యాయులు ఈ అభ్యసన సూత్రాలను ఏ విధంగా తమ బోధనాభ్యసనంలో వినియోగించవచ్చో శిక్షణ ఇవ్వండి. మీ శిక్షణ ద్వారా పిల్లల అభ్యసనాభివృద్ధి జరగాలి.

పాఠశాల విద్యానాయకునిగా, పర్యవేక్షకునిగా ప్రధానోపాధ్యాయుడు సమాజ అవసరాలు గుర్తెరిగి విద్యార్థులకు వారి భవిష్యత్తు అవసరాలకు తగిన విధంగా విద్యానుభవాలు కల్పించాలి.

**పర్యవేక్షణ ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం**

- విద్యా విషయక సహకారం (Academic guidance)
- విద్యా విషయక సంభాషణలు, ఉపాధ్యాయులతోను, సాటి ప్రధానోపాధ్యాయులతోను (Academic dialogue with teachers and fellow colleagues)
- ఉపాధ్యాయులకు పరిపుష్టి (Feedback to teachers)
- ఉపాధ్యాయులు ప్రతిస్పందించడానికి సహాయం చేయడం (Supporting teachers in reflection)
- పురోగతిని సమీక్షించడంలో సహాయం చేయడం (Help in reviewing progress)
- అవసరమైనప్పుడు వెంటనే క్షేత్రస్థాయిలో (on-site) ఆచరణాత్మక సహాయం అందించడం (Provide on-site practical assistance)

ఉపాధ్యాయులను వ్యక్తిగతంగానూ, సామూహికంగానూ వృత్తిపరమైన అభివృద్ధి కొరకు పాఠశాల నాయకుడైన ప్రధానోపాధ్యాయుడు చైతన్యపరుస్తూ, సమన్వయపరుస్తూ మరియు మద్ధతు ఇస్తూ విద్యాపర్యవేణ అనే ప్రధాన బాధ్యత నిర్వహించాలి.

## పాఠశాల నాయకుడు మరియు ఉపాధ్యాయుని మధ్య పర్యవేక్షణ సంబంధం

ఇది వృత్తిపరమైన, విద్యాపరమైన సంబంధం ఇక్కడ అభ్యాసకుడు, (ఉపాధ్యాయుడు) మరియు పర్యవేక్షకుడు (పాఠశాల అధిపతి) ఇద్దరూ ఒకరికొకరి పరస్పర విశ్వాసం మరియు గౌరవం ఆధారంగా ఒక సంబంధాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇది ఒకదానికంటే మరొకటి ఉన్నతమైనది కాదు. విద్యార్థుల అభ్యసనాన్ని, పిల్లల మొత్తం అభివృద్ధిని మెరుగుపరచడమే లక్ష్యంగా వారి బోధన ఆచరణ మెరుగుదల ప్రక్రియలో ఇద్దరూ అభ్యాసకులవుతారు.

**విద్యాపర్యవేక్షకుని విధులు (Functions of Academic Supervisor)**

- **ప్రణాళిక మరియు నిర్వహణ (Planning and organising) :** ఉపాధ్యాయుల దైనందిన పని షెడ్యూల్‌ను వారితో పాటు కలిసి సమిష్టిగా ప్లాన్ చెయ్యడం పర్యవేక్షకుని ప్రాథమిక పాత్ర.
- **అనుకూలమైన వాతావరణం కల్పించుట (Provision of conducive environment) :** ఒక పర్యవేక్షకుడు పాఠశాల అమరికలోను, భౌతిక వనరులను సరైన స్థలంలో ఏర్పాటు చెయ్యడంలో ముఖ్యపాత్ర వహిస్తాడు. అంటే, సరైన కూర్చునే ప్రదేశాన్ని అందించడం, వెంటిలేషన్, వెలుతురు, నీటి సౌకర్యం మొదలైనవి. అదనంగా, ఉపాధ్యాయులతో పాటు పర్యవేక్షకుడు బోధనాభ్యసన సామగ్రి అందించడంలో మద్దతునిస్తాడు.

- **నాయకత్వం మరియు మార్గదర్శకత్వం (Leadership and guidance) :** పర్యవేక్షకుడు ఉపాధ్యాయులకు నాయకుడు. ఆమె/అతడి ఉపాధ్యాయులను ఉత్తమంగా పనిచేయడాన్ని ప్రభావితం చేస్తాడు మరియు నడిపిస్తాడు. ఆమె/అతడు ఉపాధ్యాయులకు సాధించగల ఆశయాలను మరియు లక్ష్యాలను స్థిరపరచి, ఆ ఆశయాలను, లక్ష్యాలను సాధించుట కొరకు సూచనలు మరియు మార్గదర్శకాలతో సులభతరం చేస్తాడు.
- **ప్రేరణ (Motivation) :** పర్యవేక్షకుడు ఉపాధ్యాయులకు ప్రేరణనిస్తాడు.
- **నూతన బోధనాపద్ధతులను పరిచయం చేస్తాడు (Introduction of new teaching methods) :** పర్యవేక్షకుడు బోధనాభ్యసన ప్రక్రియ నైపుణ్యాలు మరియు తాజాజ్ఞానంపై నవీకరించబడాలి. మరియు నిరంతరం ఉపాధ్యాయులతో పంచుకోవాలి. దీని ఫలితంగా ఉపాధ్యాయులకు అధిక ధైర్యం కలుగుతుంది. పనిచేసే పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి, మానవ సంబంధాలు మెరుగుపడతాయి మరియు విద్యార్థుల అభ్యసనలో మెరుగుదల ఉంటుంది.
- **తనిఖీ (Checking) :** పర్యవేక్షకుడి ఒక ముఖ్యమైన బాధ్యత/విధి పురోగతిని తనిఖీ చెయ్యడం. ఇది ఉపాధ్యాయుల వాస్తవ పనితీరును, వారి సహకారంతో నిర్దేశించిన లక్ష్యాలను మరియు పిల్లల అభ్యసన పురోగతిని తనిఖీ చేస్తుంది.

## విద్యా పర్యవేక్షణ కోసం వ్యూహాలు - పర్యవేక్షించడం ఎలా?

## (Techniques for Academic Supervision–How to Supervise?)

ఈ సందర్భంగా మీరు పక్కన ఉన్న వీడియో లింకును సందర్శించండి.

ఆడియో వీడియో రిసోర్సుల నుండి పరిశీలన, పరిపుష్టి మరియు పర్యవేక్షణ ను సందర్శించండి
Check video link in audio-visual resources on Observation, Feedback and Supervision

విద్యా పర్యవేక్షణను సమర్థవంతంగా నిర్వహించుటకు దిగువ ఇచ్చిన రెండు పద్ధతులు మీకు, ఒక పాఠశాల నాయకునిగా సహాయపడతాయి.

## అడగండి - వివరించండి - అడగండి (Ask - Describe - Ask)

ఇది పరిపుష్టికి సమర్థవంతమైన పద్ధతి. ఇది మంచి బోధన ఆచరణకు దారితీస్తుంది. ఈ పద్ధతి పర్యవేక్షకుడిని అధికారిక పాత్రనుండి ప్రజాస్వామిక పాత్రకు తీసుకువెళ్తుంది. ఇక్కడ పరిశీలకుడు/పర్యవేక్షకుడు (ప్రధానోపాధ్యాయుడు) మరియు పరిశీలకుడు (ఉపాధ్యాయుడు) ఈ ప్రక్రియలో సహఅభ్యాసకులుగా ఉంటారు. ఈ ఇరువురి మధ్య భవిష్యత్తు లక్ష్యాలపై మరియు అభివృద్ధి కోసం ప్రణాళిక చెయ్యడంలో ఒక ఉమ్మడి ఒప్పందం ఉంటుంది. ఈ విధానం బెదిరింపు లేనిది. పర్యవేక్షకునితో అవగాహన మరియు నమ్మకం అభివృద్ధి చెందడానికి దారితీస్తుంది. అది చర్చిస్తూ నేర్చుకోవడానికి వీలుకల్పిస్తుంది. ఈ మోడల్ సంక్షిప్తదశలు కింది వీడియో లింక్‌లను చూడండి. ఈ మోడల్ ఉపాధ్యాయుని తరగతిగదిని విద్యాపర్యవేక్షకుడు పరిశీలించిన తర్వాత, ప్రధానోపాధ్యాయుడు/పర్యవేక్షకుడు మరియు ఉపాధ్యాయుడి మధ్య నేర్చుకునే సంభాషణ.

1. తరగతిగదిలో తన బోధన అభ్యాసాన్ని మొదట మదింపు చేయమని ఉపాధ్యాయుడిని అడగండి.

- అతని/ఆమె బోధనాలక్ష్యాలు ఏమిటి?
- ఏది బాగా జరిగింది? ఏది బాగా జరిగి ఉండచ్చు?

మేము దీన్ని చేస్తాము ఎందుకంటే ఇది సంభాషణను ప్రారంభిస్తుంది. ఉపాధ్యాయుడు మొదట వినాలి అని నిర్ధారించుకుంటాడు. పర్యవేక్షకుడిలో ఉపాధ్యాయుడు నమ్మకాన్ని పెంచుతాడు (ఇది ఆమె/అతని స్వంత అభ్యాసం మరియు పురోగతికొరకు)

2. తరగతి పరిశీలన సమయంలో మీరు పర్యవేక్షకుడిగా గమనించిన వాటిని వివరించండి.

- తరగతి గదిలో మీరు ఏమి గమనించారో ఉపాధ్యాయుడికి వివరణాత్మక సమాచారం ఇవ్వండి.
- ఉపాధ్యాయుడి స్వీయ మదింపుపై అభిప్రాయాన్నివ్వండి.
- మీరు చూసిన దాని వివరణను సృష్టించడానికి 'నేను గమనించాను....' లేదా 'కింది సాక్ష్యం.....' వంటి పదబంధాలను ఉపయోగించండి.
- తీర్పు చెప్పేభాష వాడకుండా ఉండండి.
- ఇది ఉపాధ్యాయులు వారి పరిపుష్టి నుండి స్వంత అభ్యసన మరియు పురోగతిని పెంపొందించడానికి సహాయపడుతుంది.

3. ఉపాధ్యాయుడి నుండి అవగాహన మరియు మెరుగుదల వ్యూహాల గురించి అడగండి –

- మీ అభ్యసన ఏమిటి? ఉపాధ్యాయుడు తదుపరి భిన్నంగా ఏమి చేయగలడు?
- సరియైనవైతే మీ సలహాలనివ్వండి కానీ మీరు విద్యా పర్యవేక్షకుడిగా ఉపాధ్యాయులకు సహాయపడటం వరకే మీ పాత్ర అని గుర్తుంచుకోండి. మీరు లేనప్పుడు కూడా ఉపాధ్యాయుడు నేర్చుకోవాలి మరియు మార్పు చేయగలగాలి.
- తదుపరి దశలను గుర్తించండి. ఇద్దరు కలిసి అభివృద్ధి పర్యవేక్షించుటకు కట్టుబడి ఉండండి.

## నేర్చుకునే రౌండ్లు (Learning rounds)

ఈ అభ్యసన రౌండ్లు ఉపాధ్యాయుడు మరియు పాఠశాల నాయకుడు ఒక సమూహంగా ఏర్పడి అనేక తరగతి గది పరిశీలనలను గమనిస్తారు. దీని ఉద్దేశ్యం సమర్థవంతమైన పర్యవేక్షణ వ్యవస్థ, పాఠశాలలో మొత్తంమీద లేక పాఠశాలల బోధనాభ్యసన మెరుగుపర్చడం.

పరిశీలన ఎల్లప్పుడూ బోధనాభ్యసన ప్రాంతంపై దృష్టిపెట్టడం జరుగుతుంది. ఈ దృష్టిపెట్టాల్సిన సాధారణంగా సమస్యాత్మకంగా ఉన్నట్లు, పాఠశాల దీనిని పరిష్కరించడం కష్టంగా భావించడాన్ని గుర్తిస్తుంది. ఉదాహరణకు –

- ఒక నిర్దిష్టమైన సబ్జెక్టులో పిల్లల అభ్యసన వేగంలో తేడా.
- కొంతమంది పిల్లలు వారి అభ్యసన అవసరాలు సమర్థవంతంగా తీరలేదని ఆందోళన చెందుతుంటారు.
- ఉపాధ్యాయులు ఉన్నతశ్రేణి మరియు అల్పస్థాయి / సులభ ప్రశ్నలను ఉపయోగించడం.

తరగతిగది పరిశీలన ద్వారా దృష్టిపెట్టాల్సిన అంశాలు గుర్తించాలి. పరిశీలకుల బృందాలు (ఉపాధ్యాయులు మరియు పాఠశాల నాయకులు) ఎంచుకున్న ఇతివృత్తం చుట్టూ 30 నిమిషాలు గడపవచ్చు. మధ్యాహ్న సమయంలో కనుగొన్న విషయాల గురించి చర్చలు జరుపుతారు. పరిశీలకులు వారు ఎంచుకున్న దానిని వారు చూసిన దాని భాగస్వామ్య అవగాహనను నిర్మించడానికి వివరణాత్మక భాషను వాడతారు. అప్పుడు వారు పాఠశాల మొత్తంలో బోధనాభ్యసనకు తదుపరి దశలను అభివృద్ధి చెయ్యడానికి పై పంరిశీలనలను, పాఠశాలలోని సిబ్బంది మరియు/లేదా పాఠశాల బాహ్య పరిశీలకులు అభ్యసన రౌండ్లను ఈ కింది మార్గాల్లో ఉపయోగించవచ్చు.

- ఒక ఉపాధ్యాయుల బృందం వారి సొంత వృత్తిపర అభ్యసన అభివృద్ధికి అభ్యసన రౌండ్లను ఉపయోగిస్తారు.
- పాఠశాల వెలుపల నుండి నిపుణుల బృందం పాఠశాల మెరుగుదల ప్రక్రియకు మద్దతివ్వడానికి అభ్యసన రౌండ్లను ఉపయోగిస్తాయి. (వ్యవస్థాగత కార్యనిర్వాహకులు /DIET/SCERT అధ్యాపకుల వంటి వారు).
- అనేక పాఠశాలలనుండి ప్రధానోపాధ్యాయుల బృందం ఒక నిర్దిష్ట పాఠశాలలో అభ్యసన రౌండ్లలో పాలుపంచుకుంటారు. ప్రతీఒక్కరూ ఉమ్మడిగా అభ్యసన గురించి తెలుసుకోవడమే అభ్యసన రౌండ్ల ప్రక్రియ యొక్క విశిష్టత. ఒక బృందం ఒక నిర్దిష్ట సమస్యను పరిష్కరిస్తుంది. అని ఆశించ కూడదు. కానీ పరిశీలకులు ఒక స్పష్టమైన చిత్రం మరియు సమస్య పరిష్కరించేందుకు తదుపరి దశల గురించిన నూతన ఆలోచనలతో ముందుకు వస్తారు.

## పాఠశాలలో అభ్యసన సంస్కృతిని సృష్టించడం (Creating Learning Culture in School)

పాఠశాలలో అభ్యసన సంస్కృతిని ఈ విధంగా నిర్వహించవచ్చు. ఇది, ఏదైనా అంగీకరించే మనసు గల వారికి, జ్ఞానసముపార్జనకు తపన మరియు పాఠశాల లక్ష్యాలను, ఆశయాల వైపు నిర్దేశించే భాగస్వామ్య అభ్యసనకు మద్దతునిచ్చే వాతావరణము. ఉత్సాహభరితమైన పాఠశాల అభ్యసన సంస్కృతి ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల మధ్య నిరంతర అభ్యసన లను ప్రోత్సహిస్తుంది. అయితే, అభ్యసన సంస్కృతిని నిర్మించడానికి మొదటిఅడుగు, పాఠశాల నాయకుడిగా మీరు వెయ్యాలి. అభ్యసనకు, పంచుకోవడానికి, పరిపుష్టిని మరియు అభివృద్ధిని కోరుకోవడంలో మీ విధానం ఒక రోల్‌మోడల్‌గా పనిచేస్తుంది. ఇది ఇతరుల ప్రవర్తనను ప్రేరేపించి అభ్యసన వాతావరణానికి మద్దతునిస్తుంది. సంస్కృతిని

అభివృద్ధి చెయ్యడానికి ఇది చాల అవసరం. ఇక్కడ బృందం ఒకరినుండి మరొకరు పాఠశాల అవతల ఉన్న ఆధారాల నుండి నేర్చుకుంటారు.

**మీరు ఈ కింది వాటిని చేయవచ్చు**

- ఉపాధ్యాయుల వృత్తిపరమైన అభివృద్ధికి అవకాశాలను కల్పించండి.
- అభ్యసన మరియు అభ్యసనలో నిమగ్నమయ్యే వారికి గుర్తింపు ఇవ్వండి.
- పరిపుష్టిని ఇవ్వండి మరియు పొందండి.
- జ్ఞానం మరియు సమాచార భాగస్వామ్యాన్ని అధికారిక ప్రక్రియగా అభివృద్ధి చెయ్యండి.

ఈ విభాగంలో, మీ పాఠశాలలో అభ్యసన సంస్కృతిని సృష్టించడానికి ప్రతిబింబ ప్రక్రియ మరియు జట్టు అభ్యసనలను రెండు సమర్థవంతమైన భాగాల గురించి మీరు మరింత తెలుసుకుంటారు.

## పర్యాలోచన అభ్యాసకులుగా ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు

**(Teachers and Head Teachers as Reflective Practitioners)**

ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు వారి వృత్తిపర ఆచరణలను అర్థంచేసుకోవడానికి మరియు మెరుగుపరచడానికి క్రమంతప్పకుండా నిమగ్నమై స్వీయపరీక్ష మరియు స్వీయ మూల్యాంకనం చేసుకునే ప్రక్రియగా 'ప్రతిబింబించడం' అని అర్థము చేసుకోవచ్చు. మీ స్వంత అభ్యాసాన్ని మీరు విమర్శనాత్మకంగా పరీక్షించుకునే ఒక ముఖ్యమైన సాధనం/వ్యూహమే పర్యాలోచన (Reflection). వారి వృత్తిపర సామర్థ్యంలో పర్యాలోచన సాధన చేసే వ్యక్తులనే పర్యలోచన అభ్యాసకులంటారు. ఒక ఉపాధ్యాయుడు తరగతి గది ప్రక్రియ సమయంలో తరువాత సమయంలో తన బోధనా అభ్యాసాన్ని పరీక్షించుకొనుటకు ప్రతిబింబాన్ని ఒక విధానంగా ఉపయోగిస్తాడు. ఈ సందర్భంలో ఉపాధ్యాయుడు సబ్జెక్టు ప్రసారానికి సంబంధించిన విషయం ఏమిటో ప్రతిబింబించాల్సిన అవసరముంది. పాఠ్యప్రణాళిక ఎలా రూపొందించారు – దాని దృష్టి ఉపన్యాస బోధన లేక విభిన్న అభ్యసన అవసరాల పిల్లల ఆలోచనలు, పిల్లలపట్ల పక్షపాత ధోరణులపై ఆధారపడి రూపొందించబడ్డాయా – ఉపాధ్యాయుడు తరగతి సమయంలో ఏం చేస్తాడు? – విద్యార్థులు అభ్యసన చేయగలుగుతున్నారా లేక లేదా? మొ॥నవి.

నిరంతరం ప్రతిస్పందించడం వల్ల స్వీయబోధన, నాయకత్వ అభ్యాసం మెరుగుపరచుకోవడానికి సహాయం చేస్తుంది. పాత సమస్యలను, సవాళ్ళను పరిష్కరించే నూతన అంతర్దృశ్యాలు సృజనాత్మక పరిష్కారాలకు మార్గం సుగమం చేస్తుంది. ఒకరి మానసిక వైఖరులు, నమ్మకాల వ్యవస్థలు విమర్శనాత్మకంగా పరిశీలించుకోవడానికి ప్రతిస్పందన, పర్యావలోకనం ఒక ప్రముఖ సాధనం. మీకు ఉపయోగపడే ఫ్రేమ్ ఆఫ్ రిఫరెన్స్ కింద ఉంది. ఇది మీ పాఠశాలలో బోధనాభ్యసన ప్రక్రియలు ఎలా జరుగుతున్నాయో అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. ఎడమ నుండి కుడికి వెళ్ళాల్సిన అవసరముంది. ఇది మనం కింద ఇచ్చిన గ్రాఫిక్‌లో చూడవచ్చు. ఈ గ్రాఫిక్ మీ సొంత అభ్యాసం ప్రతిబింబించే ప్రక్రియ ప్రారంభంలో సహాయ పడుతుంది.

| ఇచ్చిన సిద్ధాంతం తరగతి గదిలో అమలు పర్చడం<br>**Theory as a 'given' to be applied in the classroom** | అనుభవాలు, పరిశీలనలు మరియు సైద్ధాంతిక ఆచరణలు ఆధారంగా ఉద్భవించిన సంభావిత జ్ఞానం<br>**Conceptual knowledge generated, based on experience, observations and theoretical engagement** |
| --- | --- |
| 1. జ్ఞానం అభ్యాసకునికి బయటినుండి పొందాల్సింది అని భావించడం. | 1. జ్ఞానం భాగస్వామ్య బోధన (shared teaching) అభ్యసనం మరియు వ్యక్తిగత సామాజిక అనుభవాల ద్వారా విమర్శనాత్మక విచారణలు ద్వారా ఉత్పత్తి అవుతుంది. |
| 2. అభ్యాసకులు నియోజనాలు, ఇంట్లో రాసే పరీక్షలు క్షేత్ర సందర్శన మరియు బోధన అభ్యసం వ్యక్తిగతంగా పూర్తి చేస్తారు. | 2. వివిధ కోర్సులలో పరిశీలనలు, తరగతి గదిలో విద్యార్థుల పరిశీలనలు, ప్రాజెక్టులు ప్రతిస్పందనలను పరిశీలించడానికి అభ్యాసకులు బృందాలుగా పని చేసే విధంగా ప్రోత్సహించడం జరుగుతుంది. |
| 3. అభ్యాసకుణ్ణి గురించి, అభ్యసన ప్రక్రియను గురించి సామాజిక వాస్తవాల గురించి ఊహలకు అవకాశం లేదు. | 3. సమాజంలో తమ స్థానమేమిటో తెలుసుకునే అవకాశం, ఊహ తరగతి గదిలో జరిగే విద్యా విషయక విశ్లేషణలో అభ్యాసకులకూ అవకాశం కల్పించబడును. |
| 4. అభ్యాసకుల సబ్జెక్టు పరిజ్ఞాన భావనలను కల్పించే అవకాశం లేదు. | 4. సబ్జెక్టు పరిజ్ఞానంలోని అపోహను తొలగించుకునే నిర్మాణాత్మక అవకాశాలు కలవు. |

*Source: NCfTE (2009) http://ncte-india.org/ncte_new/pdf/NCFTE_2010.pdf*

## విద్యార్థుల అభ్యసన ఫలితాల మెరుగుదలకు బృందబోధన
## (Team teaching for improving student learning outcomes)

ఏ పాఠశాల బృందాన్నయినా ఇప్పటికే సమైక్యంగా ఒక బృందంగా పాఠశాల సమస్య లన్నిటినీ పరిష్కరించే బృందంగా భావించవచ్చు. పాఠశాలల ప్రక్రియలలో సిబ్బంది సమావేశం (staff meeting) నెలకోసారి గానీ, రెండు నెలలకోసారి గాని తప్పనిసరిగా జరిగే ప్రక్రియ. రెండు నెలలకోసారి గాని తప్పనిసరిగా జరిగే ప్రక్రియ. పాఠశాల నాయకునిగా మీరు సిబ్బంది సమావేశాల ద్వారా పాఠశాల పరివర్తనను నడిపించవచ్చు. అజెండా ఆధారిత, అభ్యసన దృష్టిలో సిబ్బంది సమావేశాలు జరిగి పాఠశాల అభివృద్ధికి పిల్లల అభ్యసనాభివృద్ధికి ఎదురువుతున్న సవాళ్ళు అవరోధాల గురించి ప్రధానంగా చర్చించాలి. మీరు ఈ కింది విషయాలు చర్చించవచ్చు. (1) తరగతి గదిలో ఉపాధ్యాయులు అనుసరిస్తున్న నూతన / నవ్యబోధనా విధానాలు. ( 2)విద్యార్థులు అభ్యసనాభివృద్ధికి వినియోగిస్తున్న మదింపు వ్యూహాలు (అభ్యసనంలో మదింపు) (assessment in learning) అభ్యసనం కొరకు మదింపు (అభ్యసనం కొరకు మదింపు). (3) విద్యార్థుల అభ్యసన ఫలితాలు (learning out comes of students). ఉపాధ్యాయులందరికీ సిబ్బంది సమావేశం బోధనాభ్యసనంలో ఏదురవుతున్న సవాళ్ళు (challenges related to teaching practice), వివిధ నేపథ్యాలు గల విద్యార్థుల సమస్యలు, అభ్యసన అవసరాలు మరియు పిల్లల అభ్యసనను మెరుగుపరచే నూతన బోధన

విధానాలు (learning ground) ఉపాధ్యాయ సిబ్బంది అందరిలో పర్యావలోకన / పర్యావలోచన / స్పందనాత్మక సంభాషణను సృష్టించే సరైన వేదికగా సిబ్బంది సమావేశాల నిర్వహణ అత్యంత ప్రధానమైన అంశంగా పరిగణించాలి.

**ప్రభావవంతమైన సిబ్బంది సమావేశ నిర్వహణకు అనుసరణీయ సోపానాలు**

**(Guiding steps for conducting effective staff meetings)**

- సిబ్బంది సమావేశ ఉద్దేశ్యం (purpose) వివరించండి.
- సిబ్బందితో చర్చించాల్సిన అజెండను సిద్ధం చేయుట (set as agenda).
- అజెండా మొత్తం చర్చకు తీసుకునే సమయం ప్రతి అజెండా అంశం చర్చించడానికి, సరైన ప్రణాళిక రూపకల్పన.
- అజెండా అంశాల చుట్టూ చర్చను ప్రధానోపాధ్యాయుడు కేంద్రీకరిస్తూ / దృష్టి సారిస్తూ, సేకరించిన అభిప్రాయాలు (views) రుజువులను ప్రస్తావిస్తూ రుజువుల ఆధారిత నిర్ణయాలు తీసుకోవాలి.
- సిబ్బంది సమావేశ సందర్భంగానే లక్ష్యాలు నిర్ణయించి, బాధ్యతలను అప్పగించాలి.
- పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది అందరూ సమావేశానికి తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి.
- అజెండా అంశాలను క్రమంతప్పకుండా అనుసరించే విధంగా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఉపాధ్యాయులందరూ అమలు చేసే విధంగా సమీక్షిస్తూ ఉండాలి.

## పాఠశాల అభివృద్ధి ప్రణాళిక (School Development Plan)

నిర్దేశిత సమయంలో పాఠశాల నిర్ణయించిన రూపొందించిన దార్శనికత (vision), గమ్యాలు (goals) చేరుకోవాల్సిన లక్ష్యాలు (targets) మరియు వ్యూహాలలో పాఠశాల అభివృద్ధి ప్రణాళికను పాఠశాల బృందం సమిష్టిగా తయారు చేస్తుంది. ఇది పాఠశాలలో పాఠశాల సిబ్బంది ద్వారా ప్రజలు, తల్లిదండ్రులు ఇతర సమాజ సభ్యుల సంపూర్ణ సహకారంతో పాఠవాలలోనే తయారు చేస్తారు.

ఈ అభివృద్ధి ప్రణాళిక అమలుకు లక్ష్యాలు ఉండాలో వివరాలను పాఠశాల నాయకుడైన ప్రధాన ఉ పాధ్యాయుడు తయారు చేస్తాడు. దీని ప్రాథమిక ఆలోచన పాఠశాల అభివృద్ధికి సరైన దిశా నిర్దేశం చేయడమే.

పాఠశాల అభివృద్ధి ప్రణాళికలో గుర్తించిన లక్ష్యాలు కొలవదగినదిగా ఉన్నవి కాబట్టి ఈ లక్ష్యాలు అమలు పూర్తయితే ఆ అభివృద్ధి పాఠశాలకు రూపకల్పన చేసిన విద్యా ప్రణాళిక ద్వారా సాధ్యమైందని చెప్పవచ్చు.

### క్రాంత దర్శిత్వ దార్శనికత (Vision as a spotlight)

పాఠశాల అభివృద్ధికి దిశానిర్దేశం చేసే ప్రధమ సోపానం దార్శనికత (vision). దార్శనికత దార్శనికత విశాల దృష్టికోణమైతే పాఠశాల అభివృద్ధి ప్రణాళిక పాఠశాల స్థాయిలో లోతైన చర్చల ద్వారా అమలుకొరకు రూపొందించే ప్రణాళిక.

- దార్శనిక ప్రకటన (vision statement) భవిష్యత్ లో ఉద్దేశ్యాన్ని (injent) ప్రతిబింబించాలి (reflect).
- దార్శనికత విలువలతో నడుపబడుతూ (value driven) పిల్లలు అందరూ అభ్యసించగలరనే అభ్యాసాన్ని పెంచాలి.
- అదే సమయంలో దార్శనికత లక్ష్య సాధనకు నిర్దేశిత సమయంలో పూర్తి చేసే విధంగా దిశా నిర్దేశం చేయాలి.
- మూడు లేక ఐదు సంవత్సరాల కాలవ్యవధిలో (time frame) పేర్కొన్న (splited) దార్శనికత లక్ష్యాలు సాధించాలి.
- పాఠశాల పరివర్తనపై నిర్దేశిత కాలవ్యవధి చేయాల్సిన మార్పు చేర్పులు సూచించే మార్గసూచి (road map) ఇది ఈ మార్పులు ఎప్పటికప్పుడు చేయాలో సూచిస్తుంది.

### పాఠశాల అభివృద్ధి ప్రణాళికను మూడు దశలలో తయారు చేయడం
### (Preparation of school development plan to the stages)

పాఠశాల ఆధారితంగా రూపకల్పన చేసే అభివృద్ధి ప్రణాళికను మూడు దశలుగా విభజించవచ్చు.

1. ప్రణాళిక దశ (Planning Stage)
2. అమలు దశ (Implementation Stage)
3. మానిటరింగ్ మరియు మూల్యాంకన దశ (Monitoring and Evaluation Satage)

### సోపానం-1 (Step-1)

### కమిటీలు, బృందాల ఏర్పాటు (Formation of Committee and Teams)

పాఠశాల అభివృద్ధి ప్రణాళిక తయారీ మరియు అమలు ప్రణాళిక తయారు చేయడానికి బృందాలను ఏర్పాటు చేసి బాధ్యతలు పంచాలి. ఈ చర్య ద్వారా పాఠశాల ఉపాధ్యాయులందరి సామర్థ్యాలను / బలాలను, సంభావ్య శక్తులను వినియోగించుకోవడమే కాక ఉపాధ్యాయులలో పాఠశాల తమది అనే భావన కలిగే వాతావరణం కల్పిస్తుంది. ప్రతి పాఠశాలకు ఈ దిగువన సూచించిన నాలుగు బృందాలు ఏర్పాటు చేస్తే మంచిది.

1. ప్రణాళిక బృందం (Planning team)

2. చర్యల బృందం (Actions team)

3. నాయకత్వ బృందం (Leadership steam)

4. అంచనా / మదింపు బృందం (Appraisal team)

**సోపానం-2**

**ప్రాథమిక సమాచారం (Backline Information)**

పాఠశాల సమాచారం, పాఠశాల విద్యార్థుల నమోదు సమాచారం (school data enrolment) భవిష్యత్తులో నమోదయ్యే విద్యార్థుల అవసరాలు, ఉపాధ్యాయులు వారి అవసరాలు మరియు పాఠశాల ఆవాస ప్రాంతంలోని జనాభా (demography) పాఠశాలలో ప్రస్తుతమున్న సౌకర్యాలు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయుల సిబ్బంది, సమాజ సభ్యులు మరియు భాగస్వాములు ఎవరైతే ప్రణాళికా ప్రక్రియలో పాల్గొంటున్నారో వారి వివరాలు సేకరించాలి. పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతరులందరూ తమ పాఠశాలలో ప్రస్తుతమున్న సౌకర్యాలేమిటో మిగతా అవసరమైన సౌకర్యాలను ఎలా సమకూర్చుకోవాలో ఈ పాఠశాల అభివృద్ధి ప్రణాళిక ప్రక్రియ ద్వారా అంతఃపురిశీలన చేసుకోవాలి (introexpect) ప్రతి పాఠశాల తమ పాఠశాలకు అభివృద్ధికి కావాల్సిన ప్రత్యేక అవసరాలు / సౌకర్యాలపై మార్గసూచి (road map) రూపొందించుకోవాలి.

**సోపానం-3**

**దార్శనికత నిర్మాణం (Vision Building)**

దార్శనికత మరియు సేకరించిన ప్రాథమిక సమాచారం పాఠశాల ఆధారిత అభివృద్ధి ప్రణాళిక తయారీకి దిశా నిర్దేశం చేస్తుంది. దార్శనికత నిర్మాణానికి ప్రస్తుత మీ పాత్రను సమీక్షించుకుంటూ భవిష్యత్ పాత్ర పోషణకు సిద్ధం కావాలి. మిమ్మల్ని మీరు రాబోయే మూడేళ్ళలో ఎలా ఉండాలనుకుంటున్నారో (selfvision) మీ సంస్థ రాబోయే మూడేళ్ళలో ఎలా ఉండాలనుకుంటున్నారో (organisation vision) మీ స్వీయ దార్శనికత, మీ సంస్థ దార్శనికతను నిర్దేశించుకోవాలి (aati circle). మీతో పాటు ఇతర భాగస్వాములతో కలిసి దార్శనిక ప్రకటన (vision statement) అభివృద్ధి చేయాలి. దీనిని భాగస్వాములందరూ సమిష్టి (collective)గా చెయ్యాలి.

దార్శనికత ప్రకటన రూపకల్పన ప్రక్రియలో అనుసరించాల్సిన ప్రక్రియ (Proless to be followed in the formulation vision statement).

- దార్శనిక ప్రకటన అందరికీ కల్పించే విధంగా ప్రదర్శించాలి (Visible).
- ఇది ఒక వాక్యంగా గానీ లేదా సంక్షిప్త ఖండిక / పరిచ్ఛేదం (para graph) గా ఉండాలి.
- ఇప్పటికే సాధించినట్లు ప్రతిదీ వర్తమాన కాల వాక్యాలలో రాయాలి. (present tense).

- దీనివల్ల మీలో సానుకూల భావన, ఆశావాహ దృక్పథం (right frame of mind) భవిష్యత్‌పై విశ్వాసం పెరుగుతుంది.

**సోపానం-4**

**ప్రాధాన్యతలు నిర్ణయించుకోవడం (Set Priorities)**

మీ పాఠశాల దార్శనికతను దృష్టిలో ఉంచుకొని మీ పాఠశాల మొదటగా సాధించాల్సిన వాటిని ప్రాధాన్యత క్రమంలో పెట్టుకోండి. ఇది మీరు రూపకల్పన చేసిన దార్శనిక ప్రకటనకు అనుగుణంగా మరియు మీ పాఠశాల సందర్భానికి తగిన ప్రత్యేక అవరాలసను తీర్చేదిగా ఉండాలి. మీరు ప్రాధాన్యతలను వరుస క్రమంలో అమర్చుకుంటే ఒక సంవత్సరంలో కానీ, రాబోయే మూడు సంవత్సరాలలో కానీ మీరేం సాధించాలో మీకు దిశానిర్దేశం చేస్తుంది. ప్రతి నెలలోనూ పూర్తి చేయాల్సిన పనులు / కార్యకలాపాలు (activities) బాధ్యతలు ఎవరెవరికి పంచాలో వివరించాలి. ఉదాహరణలు :

- పిల్లలందరి అభ్యసన అవసరాలు గుర్తించి (identify) మదింపు చేసి అభివృద్ధి చేయుట.
- ఉపాధ్యాయుల బోధనాభ్యసన నైపుణ్యాలను, విషయ పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయుట.
- పిల్లలందరికీ మరియు ఉపాధ్యాయులకు బోధనాభ్యసన ప్రక్రియను ఆనందకరమైన (joy ful) అభ్యసన అనుభవంగా మార్చాలి (learning experience) గా మార్చాలి.

**సోపానం-5**

**గమ్యాలు (Goals) లక్ష్యాలు (Targets)**

మీ భాగస్వాములతో కలిసి మీరు దార్శనికత పత్రం (vision statement) అభివృద్ధి చేసిన తర్వాత పాఠశాల అభివృద్ధికి తీసుకోవల్సిన చర్యలు / గమ్యాలు తర్వాత వస్తాయి. మీ దార్శనిక ప్రకటనలో సరిపోయే విధంగా వార్షిక గమ్యాలు / లక్ష్యాలు నిర్ణయించుకోవాలి. దీని అర్థమేమిటంటే ప్రతి సంవత్సరం మీరు నిర్ణయించుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి. లక్ష్యాలు కొలవదగినవై ఆరు తొమ్మిది నెలల గడువులోగా పూర్తయ్యే విధంగా ఉండాలి. ఒక సంవత్సరంలో సాధించడానికి మీరు రెండు లేక మూడు లక్ష్యాలు నిర్ణయించుకోవచ్చు. వ్యూహాలు (strategies) లక్ష్య సాధనకు చర్యాత్మక అంశాలుగా (action prints) గా సహకరిస్తాయి.

**సోపానం-6**

## మానిటరింగ్ మరియు మూల్యాంకనం

**(Monitoring and Evaluation Mechanisim)**

పాఠశాల అభివృద్ధి ప్రణాళిక తయారీ ప్రక్రియ ముగిసిన తర్వాత అమలును సరైన సమయంలో సరైన విధంగా మానిటర్ చేయాలి. మానిటరింగ్ కొరకు ఏర్పాటు చేసిన బృందం ఎప్పటికప్పుడు లక్ష్యసాధన స్థితిని తెలియచేయాలి. పాఠశాల అభివృద్ధి ప్రణాళిక అమలును మీరు ఆరు నెలలకొకసారిగాని, సంవత్సరానికి ఒకసారి గానీ మానిటర్ చేయవచ్చు.

## స్పందనాత్మక ప్రశ్నలు (Reflective Questions)

పాఠశాల అభివృద్ధి ప్రణాళిక అమలు, రూపకల్పనలో పాఠశాల నాయకుడుగా మీ పాత్రను మీరెలా చూస్తారు?

- నేడు మీ పాఠశాల బలాలు – బలహీనతల పరంగా ఏ స్థాయిలో ఉందో స్పందించుట. మీ పాఠశాలలో మీరు అభివృద్ధి చేయాలన్ని భావిస్తున్నా రెండు ప్రాధామ్యాలు (priority areas) ఏవి? ఎందుకు ఆ ప్రాధామ్యాలపై దృష్టి సారిస్తున్నారు?
- పాఠశాల అభివృద్ధి ప్రణాళిక తయారీలో ఎన్ని సోపానాలు ఉన్నాయి?

## పాఠశాల విద్యలో సమాచార సాంకేతికతకు సంబంధించిన చర్యలు

### (ICT Initiatives in School Education)

ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడూ మరియు ప్రిన్సిపాలు వివిధ బలాలు (strengths) మరియు సామర్థ్యాలు (abilities) కలిగి ఉంటారు. వీరు ఈ బలాలు, సామర్థ్యాల ఆధారంగా పాఠశాలలో రోజు వారీగా తలెత్తే సాధారణ సమస్యలు (general problems), తరగతి యాజమాన్యం మొదలైన అంశాలను పరిష్కరించడానికి అమలు ప్రణాళికలు తయారు చేస్తారు. అయినప్పటికీ తరగతి గదిలో పిల్లల సంఖ్య (class size) విషయ స్వభావం (nature of content) విద్యార్థి ఉపాధ్యాయుల నిష్పత్తి (teacher taught ration), క్షేత్రస్థాయిలో నున్న వనరుల అందుబాటు (availability resources in the field) భాష మరియు భౌగోళిక భిన్నత్వం (language and geography diversity) ఉపాధ్యాయులకూ, విద్యాపాలకులకు పలు సవాళ్ళుగా ఉన్నాయి (challanges). ప్రతి ఉపాధ్యాయుడూ, ప్రతి విద్యా పాలకుడూ రోజువారీ పాఠశాలలో తలెత్తే సమస్యలు పరిష్కరించే వ్యక్తులుగా పాఠశాలలు ప్రభావ వంతంగా పనిచేసే నవ్యాలోచనలు చేయడం తక్షణావసరం. ఈ నేపథ్యంలో బోధనాభ్యసన వాతావరణంలో సమాచార సాంకేతిక వినియోగం కీలకపాత్ర పోషిస్తుంది.

యునెస్కో ప్రకారం ICT (సమాచార సాంకేతికత అనగా డిజిటల్ సమాచార సృష్టికి నిల్వ చేయడానికి తిరిగి సరియైన స్థితిలో ఉంచడానికి (retrieve) మార్చటానికి, పంపించుటకు, తీసుకోవడానికి పనికొచ్చే వివిధ రకాల సాంకేతిక సాధనాలు మరియు వనరులు (diverse set of technological tools and resources). సమాజంలో వివిధ వ్యవహర్తల మధ్య నెలకొన్న వివిధ అంతరాలను తగ్గించటానికి, ప్రపంచంతో అనుసంధానింపబడటానికి, ఇరువురి వ్యక్తుల మధ్య వ్యవహారానికి వ్యక్తుల సమాచార సాంకేతికత సామర్థ్యం బాగా తోడ్పడుతుంది.

సమాచార సాంకేతిక జలాలను వినియోగించుకోవాలనుకునే ప్రతి ఒక్కరూ ఏ విధంగా ఎలా వినియోగించుకోవచ్చునో తప్పనిసరిగా తెలుసుకోవాలి. ఈ మధ్య కాలంలో భారత ప్రభుత్వ మానవ వనరుల

అభివృద్ధి మంత్రిత్వశాఖ చేపట్టిన పాఠశాల విద్యలో అమలు చేసిన సమాచార  సాంకేతికతల వినియోగం గురించి ఈ దిగువన పేర్కొన్నారు.




సాంకేతిక ప్రపంచానికి చేరువైన కొద్దీ సైబర్ భద్రత భయాలు కూడ వెంటాడుతాయి. సైబర్ భద్రతా పరమైన చర్యల గురించీ సైబర్ నెటికెట్స్ గురించీ, సైబర్ చట్టాల గురించీ విద్యా విధానకర్తలు పాఠశాల పరిపాలకులు మరియు ఉపాధ్యాయులు అవగాహన చేసుకోవడంతో పాటు ఉపాధ్యాయులకు కూడ అవగాహన కల్పించాలి.

ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 41 లక్షల మంది ఉపాధ్యాయులకు దశలవారీగా ఇస్తున్న శిక్షణ అభ్యసన యాజమాన్య వ్యవస్థ (Learning management system, LMS) పోర్టల్‌తో అనుసంధానమై ఉంది. ఈ పోర్టల్ ఈ భారీ శిక్షణా కార్యక్రమం అమలువుతున్న తీరును వివిధ కేటగిరీల ఉపాధ్యాయులు పొందిన శిక్షణాంశాల సమాచారాన్ని విశ్లేషిస్తుంది. క్రమబద్ధీకరిస్తుంది. అంతే కాకుండా వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు అమలు చేస్తున్న ఉత్తమ విధానాలను పంచుకోవడానికి సహకరిస్తుంది.

## వ్యక్తి అధ్యయనాలు (Case Studies)

**పాఠశాల ప్రధానోపాధ్యాయుని పేరు : చెవాంగ్ ఉరిగోల్ (Chhewang Urigol) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఖార్, లహౌల్ స్పితి, హిమాచల్‌ప్రదేశ్.**



హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో లహౌల్ స్పితి బ్లాక్‌లో గల (ఖార్) అనే మారుమూల గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అత్యద్భుతంగా పనిచేస్తోంది. మైదాన ప్రాంతానికి దూరంగా ఉన్న ఈ పాఠశాల బాగా వెనుకబడిన ప్రాంతంలో ఉంది. తీవ్ర భౌగోళిక పరిస్థితులు పాఠశాల అధినేత అయిన చవాంగ్ ఉరిగోల్ అడ్డంకిగా భావించలేదు. ఆయన తన కలలని సాకారం చేసుకునేందుకు

నగరాల్లోని పాఠశాలలకు తీసిపోని విధంగా పాఠశాల రూపురేఖలు మార్చాడు. పాఠశాల మంచి భౌతిక వనరులతో సామాగ్రితో చక్కగా నిర్వహించబడుతోంది. ఇది ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్న చిన్న పాఠశాల. పాఠశాలలో మంచి గ్రంథాలయం ఉంది.

బోధనాభ్యసన సామాగ్రి (TLM) గది, కృత్యాల గది, వంటగది, మరుగుదొడ్లు మరియు ఆటస్థలం ఈ పాఠశాలలో ఉన్నాయి. తరగతి గదులలోకి బాగా వెలుతురు ప్రసరిస్తూ ఉంది.



కృత్యాల గది

ఈ పాఠశాలలో సౌర విద్యుత్తు సౌకర్యం ఉండటం వల్ల నిరంతరం విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ఉంది. ఈ పాఠశాలలో వినియోగిస్తున్న విద్యుత్ బల్బులు పర్యావరణ అనుకూలమైనవి కాబట్టి, యువతరం పర్యావరణ అనుకూల సాంకతిక పరిజ్ఞానాన్ని అర్థంచేసుకుని వారి తార్కిక శక్తిని ఉపయోగించి మరింత సుస్థిర పర్యావరణాన్ని నెలకొల్పే వైపు ప్రోత్సహిస్తుంది.



ఆట స్థలం



కిచెన్

ఈ చొరవలన్నింటినీ పాఠశాల నాయకులు చెవాంగ్ ఉరిగోల్ చేపట్టి, తన పాఠశాలను చక్కటి క్రియాశీల ప్రదేశంగా మార్చాడు. చెవాంగ్ గ్రామస్తుల మద్ధతుతో టివి గదిని నిర్మించి, నిర్వహిస్తున్నారు. ఈ గది

విద్యార్థులు సాంప్రదాయ పద్ధతులలో కాకుండా మల్టీమీడియా ద్వారా నేర్చుకోవడానికి ప్రత్యేకంగా ఉపయోగించబడుతుంది. విద్యార్థులకు నీతికథలు మరియు పద్యాలు అందులో ప్రసారమవుతున్నాయి.



కృత్యాల గది



తరగతి గది

ఇవే కాకుండా విద్యార్థులు రోజువారీ వార్తలు కూడా చూసి, వాటి గురించి అవగాహన పొందుతూ మాట్లాడుతున్నారు. ఈ గదిలో కంప్యూటర్ కూడా ఉంది. దానిపై విద్యార్థులు కంప్యూటర్‌ను ఉపయోగించడం మరియు ఆపరేట్ చెయ్యడంలో మౌలికాంశాలు నేర్చుకుంటున్నారు. ఉపాధ్యాయులతో సమిష్టిగా మంచి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు గ్రంథాలయానికి కావలసిన కావలసిన పుస్తకాలను సమకూర్చారు. విద్యార్థులు సాధారణంగా మధ్యాహ్న భోజనం తరువాత గ్రంథాలయంలో చదువుకుంటారు. అభ్యాసన అనుభవాన్ని సరదాగా చేయడానికి తరగతి గదుల గోడలపై చిత్రాలతోను, సూక్తులతోను నిండి సుసంపన్నమైన ముద్రిత వాతావరణం నెలకొని ఉంది. పాఠశాలలో బాలబాలికలకు వేరువేరుగా నిరంతరం నీటిసరఫరా గల మరుగుదొడ్లు (wash rooms) నిర్మించారు. ఇవి అన్ని కాలాలకు ముఖ్యంగా వేసవి కాలానికి, చలి కాలానికి అనుగుణంగా ఉండేటట్లు నిర్మించారు.

పాఠశాల ఆటస్థలాన్ని చక్కగా చదును చేయించి పిల్లలు క్రీడలు, ఆటలు, అభ్యాసం చేయడానికి అనుకూలంగా మార్చాడు. సమీప భవిష్యత్తులో పాఠశాలలో ఒక హరిత గృహం (green house) నిర్మించాలని కూడా ప్రణాళిక రూపొందించాడు. ఇది విద్యార్థులకు ఆరోగ్యకరమైన మరియు సేంద్రీయ ఆహారాన్ని అందించడానికి అనుమతిస్తుంది. సకల సౌకర్యాలు ఉన్న చక్కటి వంటగది కూడా నిర్మాణమై ఉంది. పిల్లలకు పోషకాహారం అందించడానికి అందుబాటులో ఉంటుంది. ఇక్కడ మనం గమనించాల్సిందేమిటంటే పిల్లలకు జ్ఞాన సామర్థ్యాలు పెంపొందించడమే కాకుండా విద్యార్థులకు సరైన పోషకాహారం ఇక్కడ అందిస్తున్నారు. దాని ద్వారా పిల్లల శారీరక ఆరోగ్యంతో పాటు జ్ఞానాత్మక వికాసానికి కూడా ఈ పాఠశాల అధిపతి చర్యలు తీసుకున్నాడు.

ఎన్ని అడ్డంకులు ఉన్నప్పటికీ కూడా ఈ పాఠశాల తమ విద్యార్థులను జవహర్ నవోదయా విద్యాలయాల్లో (Navodaya Vidyala School)లో ప్రవేశం పొందే విధంగా శిక్షణ ఇచ్చాడు. చెవాంగ్ ఇచ్చిన వివరాల ప్రకారం వారి విద్యార్థులు గణితంలో మంచి నైపుణ్యాలు కలిగి ఉండడంవల్లనే ఇది సాధ్యమయ్యింది అని

చెప్పాడు. చెవాంగ్ వ్యక్తిగతంగా విద్యార్థులకు నవోదయ విద్యాలయాల ప్రవేశం కొరకు నిర్వహించే ప్రవేశ పరీక్షకు ప్రత్యేక శిక్షణ ఇచ్చాడు.

| క్ర.సం. | సంవత్సరము | జవహర్ నవోదయ విద్యాలయమునకు అర్హత పొందిన విద్యార్థుల సంఖ్య |
|---|---|---|
| 1 | 2009 -10 | 04 |
| 2 | 2010 - 11 | 02 |
| 3 | 2011 - 12 | 01 |
| 4 | 2012 - 13 | 02 |
| 5 | 2013 - 14 | 01 |
| 6 | 2014 - 15 | 01 |
| 7 | 2015 - 16 | 01 |
| 8 | 2016 - 17 | 01 |
| 9 | 2017 - 18 | 02 |



చెవాంగ్ లాంటి పాఠశాల అధిపతులు పాఠశాల నాయకులందరికి స్ఫూర్తి. చెవాంగ్ తన నిరంతర ప్రయత్నాల వలన పాఠశాలను అభివృద్ధి చేశాడు. ఇది అతని ఆధునిక విద్యా విధానంలో తీసుకొచ్చిన మేలి మలుపు. చెవాంగ్ ప్రవేశపెట్టిన విధానాల వలన బట్టీ అభ్యసన విధానాలు లేని పుస్తకాల అవగాహనపై మాత్రమే ఆధారపడకుండా పరిసరాల ద్వారా గ్రహించే నూతన అభ్యసన విధానాలను, విమర్శనాత్మకమైన అభ్యసనలను అభివృద్ధి చేసాడు.

ఈ పాఠశాల గురించి ఆయన చేసిన కృషి ఆయన్ను 2019 జనవరి 22-24 తేదీలలో పాఠశాల పరివర్తన కోసం నాయకత్వ మార్గాలు అనే జాతీయ సమావేశానికి ఆహ్వానించారు. ఈ సమావేశాన్ని జాతీయ నాయకత్వ కేంద్రం (National Centre for School Leadership) నిర్వహించింది.

**పాఠశాల అధిపతి పేరు** రాగిణి రామచంద్ర సుర్వే. జిల్లా పరిషత్ ఆదర్శ పాఠశాల, నివాలి చిప్లున్, రత్నగిరి, మహారాష్ట్ర.

జిల్లా పరిషత్ ఆదర్శ పాఠశాల, నివాలి చిప్లున్, మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో ఉంది. ఇది భారతదేశంలో ఆదర్శప్రాయమైన ప్రాథమిక పాఠశాలల్లో ఒకటి. పాఠశాల అధిపతి రాగిణి రామచంద్ర

సుర్వే క్రియాశీలక అభ్యసనాలను ప్రోత్సహిస్తూ, బట్టీ అభ్యసన ప్రక్రియను అనుసరించడానికి బదులుగా వినూత్న బోధన మరియు అభ్యసన ప్రక్రియలను ప్రాథమిక తరగతులలో అమలు చేసింది. ఇదంతా ఆమె, ఆమె సహచరుల మద్దతుతోనే సాధ్యమయింది. ఆ ఉపాధ్యాయునులు ఈ ప్రధానోపాధ్యాయుని మహారాష్ట్రలోని కమ్తే బ్లాక్‌లోని పాఠశాలలో అనుసరిస్తున్న ఉత్తమ బోధన విధానాలను పరిశీలించడానికి సందర్శించారు. ఈ సందర్శన ఫలితాలలో ఒక ఆసక్తికరమైన విషయమేమిటంటే కృత్యాధారిత బోధన అభ్యసనాన్ని అమలు చేస్తున్న తీరుతెన్నులను అధ్యయనం చేసి, ఈ బోధనా పద్ధతి చాలా ప్రయోజనకరంగా ఉంటుందని తమ పాఠశాలల్లో కూడా అమలు చేసి నిరూపించారు. ఇది విద్యార్థులు విద్యాపరంగా మంచి ఫలితాలు సాధించడానికి, వారి జ్ఞానాత్మక స్థాయిలు కూడా మెరుగుపడటానికి దోహదం చేసింది. ఈ విధానాన్ని ప్రవేశపెట్టడానికి ముందు పాఠశాల అధిపతి ఇతర భాగస్వాములతో సమావేశాన్ని ఏర్పాటుచేసి ఈ కృత్యాధార భావన వారికి పరిచయం చేసారు. భాగస్వాములందరూ మరియు సమాజ సభ్యులు ఆసక్తికరంగా చాలా ఉత్సాహంతో, పాఠశాల రూపాంతరం చెందడానికి కృత్యాధార బోధనా పద్ధతుల (activity based methods)ను అవలంబించడానికి మద్ధతుగా నిలిచారు. పాఠశాల భవనాల మొత్తాన్ని రంగురంగులతో అలంకరించేందుకు ఆర్థిక సహకార్ని కూడా అందించారు. పాఠశాలలో బోధన – అభ్యాసన ప్రక్రియలలో కృత్యాధార బోధన పద్ధతులు ఈ కింది విధంగా ఉంటాయి.

1. నాటకం, కథ మరియు ఆటల మాధ్యమం ద్వారా విద్యార్థులు కొత్త భావనలను నేర్చుకునేటట్లు చెయ్యడం. విద్యార్థులను పాఠ్యప్రణాళికలోని భావనలు, ఇతివృత్తాలపై నాటకాలను ప్రదర్శించమని ప్రోత్సహించడం.

2. విద్యార్థులకు మూడు పదాలు ఇచ్చి, వాటిని ఉపయోగించి వారు ఒక కొత్త కథ రాయడం. ఇది విద్యార్థులను సృజనాత్మకంగా ఆలోచింపజేసి, వారికి వారు వ్యక్తపరచేలా చేయడం. ఈ కార్యాచరణ విద్యార్థుల విమర్శనాత్మక ఆలోచనను అభివృద్ధి చేస్తుంది.



3. విద్యార్థులను వారి వయస్సు ప్రకారం సమూహాలుగా విభజిస్తారు. వారిని ఒక ప్రాస ప్రకారం సరళమైన పదాలతో పద్యాలు రాయమని ప్రోత్సహిస్తారు.

4. విద్యార్థులకు ఒక పదం ఇచ్చి ఆ పదాలకు సంబంధించిన ఇతర పదాల గురించి ఆలోచించే విధంగా ప్రేరేపిస్తారు. ఇది వారి పదజాలం అభివృద్ధి కావడానికి సహకరిస్తుంది.

5. ఆ అభ్యాసాలలో, ఒక అభ్యాసం మరాఠీభాష వర్ణమాలలోని అక్షరాలు ఇచ్చి వాటితో కొత్త పదాలు అభివృద్ధి చెయ్యడానికి వారిని ప్రోత్సహిస్తుంది. ఇది వారి పదజాలం మెరుగుపరచడంలో మరొక ప్రయోగం.

6. **గణిత తార్కికాన్ని అభివృద్ధి చెయ్యడం (Enhancing Mathematical Reasoning)**

- విద్యార్థులు, ఇచ్చిన అంకెల నుండి సంఖ్యలను తయారుచేస్తారు.
- సంఖ్యలను ఆరోహణ మరియు అవరోహణ క్రమంలో అమరుస్తారు.
- సంఖ్యలను విస్తరిస్తారు.
- సరి మరియు బేసి సంఖ్యలను గుర్తిస్తారు.
- స్థాన విలువలను చెప్పడం.
- సంఖ్యలను కూడటం, తీసివేయడం, హెచ్చించటం మరియు భాగించడం.
- సంఖ్యలపై పాచికలను విసిరి, వాటిని చదవడం.

7. విద్యార్థుల ఆంగ్లభాషను మెరుగుపరచడానికి, వారిని (నాటకం మరియు కవిత్వం) ఆంగ్లంలో ప్రదర్శించమని ప్రోత్సహించడం.

8. విద్యార్థులు తమ కళాత్మక సామర్థ్యాలను ప్రదర్శించమని ప్రోత్సహిస్తారు. అందువల్ల వారి కళలు మరియు కళా నైపుణ్యాలను ప్రదర్శనలు (exhibitions) నిర్వహిస్తారు.



బోధనాభ్యాసన ప్రక్రియలలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఆసక్తికరంగా ఉండడాన్ని గమనించవచ్చు. ఇది విద్యార్థుల కలలను కొనసాగించడానికి మరింత ప్రోత్సహిస్తుంది. పాఠశాల విద్యాధికారులు నుండి

మరియు జిల్లాపరిషత్ విద్యాకమిటీ నుండి ప్రశంసలు అందుకుంది. డైట్ అధికారులు కూడా పాఠశాల పరివర్తనకు పాఠశాల అధిపతులు చేసిన కృషిని ప్రశంసించారు. బోధనాభ్యసన కార్యక్రమాలలో నూతన ప్రయోగాలు మరియు ఆవిష్కరణలు విద్యార్థులను మాత్రమే కాకుండా, ఉపాధ్యాయులు కూడా జ్ఞానాత్మకంగా ఎదగడానికి అనుమతించాయి. విద్యాశాఖాధికారి విద్యార్థులనుద్దేశించి మాట్లాడటాన్ని క్రింది చిత్రంలో చూడవచ్చు.



*విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి*

విద్యార్థులు కష్టమైన అంశాలను ఇప్పుడు గ్రహించడం సులభం. ఉదాహరణకు 29 అనే సంఖ్య, 10 కర్రల రెండు కట్టలు మరియు 9 వ్యక్తిగత కర్రలను ఉపయోగించి 29 గా అమర్చవచ్చు అని బోధించవచ్చు. వివిధ విద్యా పరికరాల మాధ్యమం ద్వారా అభ్యాసన ప్రక్రియను సులభతరం చెయ్యవచ్చు.



అదనంగా, పాఠశాల అధినేత, పాఠశాల మౌలిక సదుపాయాల మెరుగుదలపై, అలాగే పాఠశాల నిర్వహణను కూడ బలోపేతం చేసేందుకు కృషి చేస్తారు. ఆమె అవిశ్రాంత కృషికి ఉత్తమ పాఠశాల నాయకత్వ పురస్కారం లభించింది. రాగిణి ఆర్ సుర్వే పాఠశాల అభివృద్ధి కోసం నాయకత్వ మార్గాలపై జరిగిన



జాతీయ సమావేశానికి జనవరి 22-24,2019 న హాజరయ్యారు. దీనిని నేషనల్ సెంటర్ ఆఫ్ స్కూల్ లీడర్ షిప్ (NIEPA) నిర్వహించింది.

**రిఫరెన్సులు (Reference Follows)**

**దృశ్య శ్రవణ వనరులు Audio-visual Resources**

| విభాగం | వీడియో పేరు | వెబ్ లింక్ |
|---|---|---|
| 4.1 స్వీయాభివృద్ధి మరియు ప్రేరణ<br>Self and Motivation | లీడ్ ఇండియా<br>Lead India Video | https://www.youtube.com/watch? v=JR8i9p3pcPg&feature=youtu.be |
| 4.2 ఆచరణాత్మక నాయకులు<br>Leaders in Action | పరివర్తన నాయకత్వం మరియు పాఠశాల అధిపతి పాత్ర<br>Change Leadership and School Improvement: Role of School Head | https://www.youtube.com/watch?v=hSfg6ON8iqQ&list=PLUgLcpnv1YidWTfKv5Z4E9zaskiV2ZCJf&index=4&t=0s |
| 4.3 బహుళ పాత్రలు - బాధ్యతలు<br>Multiple Roles and Responsibilities | పాఠశాలను అభ్యసన సంస్థగా మార్చుట<br>Developing School as a Learning Organisation | https://www.youtube.com/watch?v=1NJEI6VXEQg&list=PLUgLcpnv1YidWTfKv5Z4E9zaskiV2ZCJf&index=11&t=0s |
| | వృత్తిపర అభివృద్ధి ప్రణాళిక<br>Professional Development Plan | https://www.youtube.com/watch?v=QEhOFl6d_qU&list=PLUgLcpnv1YidWTfKv5Z4E9zaskiV2ZCJf&index=9&t=0s |
| | పాఠశాల మరియు విద్య ప్రయోజనం<br>School and Purpose of Education | https://www.youtube.com/watch?v=Q9zbADOKd0E&list=PLUgLcpnv1YidWTfKv5Z4E9zaskiV2ZCJf&index=13&t=0s |

| సెక్షను | వీడియో పేరు | వెబ్ లింక్ |
|---|---|---|
| | ఆవిష్కరణల గురించి మరింత తెలుసుకుందాం<br>Knowing more about Innovations | https://www.youtube.com/watch?v=-VdNE3z13Ws&list=PLUgLcpnv1YidWTfKv5Z4E9zaskiV2ZCJf&index=8&t=0s |
| 5.1 క్రియాశీల అభ్యసన సూత్రాలపై దృక్పథాన్ని అభివృద్ధి చేసుకొనుట<br>Developing a Perspective on Active Learning Principles | యువ చరిత్ర కారులు<br>Young Historians | https://youtu.be/p9VAM8yv2Ng |
| 5.2 బోధనాశాస్త్ర విషయ పరిజ్ఞానాన్ని పాఠశాల నాయకునిగా అర్థం చేసుకోవడం<br>Understanding of Pedagogical-Content Knowledge as a School Head | బోధనాశాస్త్ర విషయ జ్ఞానం<br>Pedagogical-Content Knowledge | https://www.youtube.com/watch?v=eE9U-WEhjMQ |
| 5.3 పాఠశాలల్లో విద్యా నాయకత్వం<br>Academic Supervision in School | పరిశీలన, పరిపుష్టి మరియు పర్యవేక్షణ<br>Observation, Feedback and Supervision | https://www.youtube.com/watch?v=GoC-5llGCTw&list=PLUgLcpnv1YidWTfKv5Z4E9zaskiV2ZCJf&index=10&t=0s |
| 6.1 పర్యాలోచన ఆచరణ కర్తలుగా ఉపాధ్యాయులు<br>Teachers as Reflective Practitioners | పర్యాలోచన ఆచరణ కర్తలుగా ఉపాధ్యాయులు<br>Teachers as Reflective Practitioners | https://www.youtube.com/watch?v=9fihPN41RaE |

*ఈ వీడియోలను NCERT అధికారిక యూ-ట్యూబ్ చానల్ ద్వారా వీక్షించవచ్చు.*

*These videos can be accesed on "NCERT official" Youtube Channel*

**ప్రచురణలు (Publications)**

Awasthi, K. 2017. Academic Supervision and Feedback: Realizing The Potential of Field Level Leadership. http://ncsl.niepa.ac.in/

— 2017. Developing Professional Learning Communities: Leading Teachers' professional development in School Leadership development for System level Administrators. http://ncsl.niepa. ac.in/

Diwan, Rashmi. 2013. Educational Leadership: A Conceptual Framework (NUEPA).

Diwan, Rashmi and Panda, B.K. 2013. Guiding through the preparation of School Development Plan: A handbook for school heads. (NUEPA).

Mythili, N. 2017. Does School Leadership Matter for Student Learning in India? A Case Study of Sikkim. Indian Educational Review, December, 2017, Vol-56, No.2, pp. 34-63 ISSN 0019-561X. http://www.ncert.nic.in/publication/journals/pdf_files/IER_July_17.pdf.

—. 2019. Governance and Leadership for Achieving Higher Quality in School Education: A Study of Sikkim. Indian Journal of Public Administration, Vol. 65(2), April-June, 2019, ISSN no: 00195561 and eISSN no: 24570222.

NUEPA. 2014. A Handbook on School Leadership Development (available in English, Hindi and all major regional languages). New Delhi.

—. 2015. National Programme Design and Curriculum framework on School leadership Development (available in English, Hindi and all major regional languages). Revised Edition. New Delhi

Robinson, V., C. Lloyd and K.J. Rowe. 2008. The Impact of leadership on student outcomes: An analysis of the differential effects of leadership types. Educational Administration Quarterly. 44 (5), 635-674.

Subitha, GV and Charu Smita Malik. (eds). 2016. Resource Book on One Month Certificate Course on School Leadership and Management, NUEPA, New Delhi.

**వెబ్ వనరులు (Web Resources)**

Learning outcomes. http://www.ncert.nic.in/pdf/Annual_report_17_18.pdf

Maryellen Weimer. https://www.facultyfocus.com/articles/teachingand-learning/five-key-principles-of-active-learning/ accessed on 20th May 2019

National Curriculum Framework for Teacher Education Towards Preparing Professional and Humane Teacher. NCFTE. 2009. http://ncte-india.org/ncte_new/pdf/NCFTE_2010.pdf

TESS-India. Transforming teaching-learning process: Leading teacher's professional development. https://www.open.edu/ openlearncreate/course/view.php?id=1911

**వెబ్ సైట్లు (Websites)**

http://ncsl.niepa.ac.in/

http://pslm.niepa.ac.in/

https://itpd.ncert.gov.in/